REGD. NO. 40A　　విడిప్రతి 0-2-0　　4-5-56 శుక్రవారం

జమీన్ రైతు

సంపుటి 28 ః మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ః సంచిక 18

నెల్లూరులో డాక్టర్ మోదీగారి నేత్రదానయజ్ఞం

25 వేలమంది రోగుల పరీక్ష : రెండు రోజులలో 400 ఆపరేషన్లు

జిల్లాఅంతటినుండి నేటికీ నేత్రరోగులు వేనవేలు దూకుతున్నారు

సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ మోదీగారి నేత్రదానయజ్ఞం 30 తేది వుదయం వి. ఆర్. కాలేజి మైదానంలో ప్రారంభమయింది. 29 తేది సాయంకాలానికే దూరప్రాంతాల నుండి నేత్రరోగులు, వారివెంటవచ్చినవారు చేరారు. 30 తేది వుదయం నెల్లూరుకుచేరిన అన్ని రైళ్ళు, బస్సులుకిటకిటలాడిపోయ్యాయి. 30 తేది నెల్లూరుటవున్ దాదాపు 20, 30 వేల అదనపుజనాభాతో క్రిక్కిరిసిపోయింది.

నేత్రరోగులను స్త్రీలను వేరుగా, పురుషులను వేరుగా వి. ఆర్. కాలేజి మైదానంలో బారులుదీర్చి కూర్చునబెట్టారు. ఉదయం 8 గంటలకల్లా పరీక్షప్రారంభమైంది. మోదీగారు చేతిలో ఒకబ్యాటరిలైటు, కళ్ళకు మేగ్నిఫయింగ్ అద్దాలను ధరించివచ్చారు. వారివెంట రోగులను విభిన్నవర్గాలక్రింద విభజిస్తూ చీటీలుయిచ్చేవారు, ఆ చీటీలనుచూచి రోగులను తెలియజెప్పేవారు పనిచేశారు. డాక్టరుగారు వరుసగా ప్రతిరోగిని చూచుకుంటూ, వీరికమైనచీటీ యివ్వవలసింది చెప్పుకుంటూ పోతుంటే, చీటీలిచ్చేవారు ఆయనతో కలసు కోలేకపోయారు. నిముషానికి ఏ యిరవై ముప్పయిమంది రోగులను మోదీగారు పరీక్షించారంటే, పరీక్ష ఎంత వేగంగా జరిగి వుంటుందో పాఠకులు వూహించుకోవచ్చు.

మొదట రోగులను వివిధ తెగలక్రింద విభజించడమే మోదీగారు ముందు చేసినపని. ఆపరేషన్ చేయవలసినవారు, మందు వేసుకో వలసినవారు, చీకటిగృహ పరీక్ష జరుగవలసినవారు, అసలు బాగుకానివారు, కొంత వ్యవధి కావలసినవారు ...... యీవిధంగా రోగులు విభజింపబడ్డారు. **మొదటిరోజు మాత్రమే 10 వేలమంది నేత్ర రోగులను మోదీగారు పరీక్ష చేశారంటే, దగ్గరలేనివారు విశ్వసించలేరు.**

30, 1 తారీఖుల్లో దాదాపు 18 వేలమంది రోగులను పరీక్షించారు. 2 తేది, 3 తేది మధ్యాహ్నంవరకు ఆపరేషన్లు చేశారు. ఈ రెండు రోజుల్లో 349 మందికి ఆపరేషన్లు పూర్తిచేశారు. ఇందులో స్త్రీలు 214, పురుషులు 135 మంది. డాక్టరుగారు గంటకు దాదాపు 40 ఆపరేషన్లకు తక్కువ లేకుండా చేశారు. ఇంతమందికి పరీక్షచేయడం, ఆపరేషన్లుగావించడం మీరు అలసట కలి గించదా అని మాప్రతినిధి మోదీగారిని ప్రశ్నించగా అది తనకు సరదా అని వారు సమాధానం చెప్పారు.

మోదీలోని విశేషమైన శక్తి ఏమిటంటే, చుట్టూ ఎంతమంది చూస్తుండినా, గలభా చేస్తుండినా ఆయనదృష్టి, ధ్యానం ఏమాత్రం అటు యిటు తొలగేదిగాదు; పరీక్షమీద, ఆపరేషన్‌మీద కేంద్రీకృతమైవుండేది. యీ దివ్యమైన శక్తి వుండబట్టె వేనవేలు రోగులను వీరు చిటికలో చూడగలుగుతున్నారని మా అభిప్రాయం.

వీరు నాలుగు రకాల ఆపరేషన్లు చేస్తున్నారు. (1) కాటరాక్ట్ (పొరతీయడం), (2) నీడిలింగ్, (3) ఐరిడెక్టమీ, (4) మెల్లకన్ను సరిచేయడం. వీరు నెల్లూరులో 2 తేది ఒకటి, 3 తేది ఒకటి మెల్లకన్నులుసరిచేశారు. ఆపరేషన్లు కాలేజిలోని తూర్పు హాలులో ఏర్పాటుచేయబడినవి. వరుసక్రమం ప్రకారం రోగిని వలంటీర్లు తీసుకరావడమే తడవుగా, క్షణంలో ఆపరేషన్ జరిగిపోతున్నది. మెల్లకన్ను ఆపరేషన్‌కుమాత్రం 15 నిముషాలు పడుతున్నది.

డాక్టరు మోదీ నేత్రచికిత్స కేంద్ర నిర్వాహకులు చక్కని ఏర్పాట్లుచేశారు. కాలేజి, నెహ్రూహాస్టలు, టవున్‌హాలు రోగులబసలు వగైరాలకు వుపయోగిస్తున్నారు. పార్లమెంటు సభ్యులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, ఎన్. ఎస్. కృష్ణమూర్తి, చుండి విశ్వనాథం, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు ప్రభృతులు అచటనేవుండి అన్నియేర్పాట్లుసవ్యంగా చూస్తున్నారు. మునిసిపల్ వుద్యోగులు, కాలేజీస్టాఫ్, పెద్దడాక్టరు, పెద్దాస్పత్రి నర్సులు యీ కార్యక్రమంలో పూర్తిగా సహకరిస్తున్నారు. ఛేర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి సహాయ సహకారాలు వుండనే వున్నవి.

మోదీగారుఅనుకున్న దానికంటె ఎక్కువ రోజులు వుండేట్లున్నారు. కనీసం 20 రోజులైనా వుండగలరని అనుకొంటాము. రోగులకు పరీక్ష ఎప్పుడు చేసేది ముందు తెలియజేసి, ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. రోజుకు 500 ఆపరేషన్లు చేయగలమని మోదీగారు చెప్పారట. కాని రోగులకు గృహవసతి





మెల్లకండ్లను డాక్టరు మోదీగారు సరిచేస్తున్నారు. మెల్లవున్నపుడు, మెల్ల తీసివేసినతర్వాత అదేబాలికను పై రెండుచిత్రాలలో చూడవచ్చు.

గలిగితే యింకా ఎక్కువమందికి చేయవచ్చు. సాధ్యమైనంత ఎక్కువమందికి చేయించాలను కమిటీ కృషిచేస్తున్నది.

ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, పార్లమెంటులో కమ్యూనిస్టు గ్రూపు వుప

—కొరకు 12 వ పేజీలో



ఆరోగ్యంగా వుండాలంటే

ఆనందంకావాలి — ఆ ఆనందం కావాలంటే

1. రాజరేఖ బ్లీచ్డు ఫుల్‌వాయిల్
2. రాజలక్ష్మి బ్లీచ్డు ప్రింటెడ్‌వాయిల్
3. రాజశోభా బ్లీచ్డు ఫుల్‌వాయిల్
4. రాజసుందరి బ్లీచ్డు ప్రింటెడ్‌వాయిల్

రాయవరపు
శంకరయ్య అండ్ సన్సు

(Experts in Silks)

ట్రంకురోడ్డు :: నెల్లూరు

ఆదివారము నాడు ట్రంకురోడ్డులో గల బ్రాంచి షాపు మూసియుంచుదుము.

కమ్యూనిస్టుపార్టీతో నా అభిప్రాయభేదాలు: 3

12 సంవత్సరాలు కమ్యూనిస్టుపార్టీలో రాజకీయబాధితుగా అష్టకష్టాలుఅనుభవించాను

"పార్టీకి యిష్టంలేకపోయినా రమణయ్య 1952 సం. ఎన్నికల్లో ఆత్మకూరులో బి. సి. కొండయ్య వచ్చి, తెనునిలబడుతానన్నాడు. రాపూరు నియోజకవర్గంలో వద్దన్నా పోటీ చేసాడు. 1955 సం. ఎన్నికల్లో బంధువుల వొత్తిడికి లొంగిపోయి బి. సి. కొండయ్యను బలపర్చాలన్నాడు" అంటున్నారు.

యింతకన్నా పచ్చిఅబద్ధము వేరొకటుంటుందా? ప్రకటనలోని ఖిన్నత్వాలే చాని ఆంతర్యాన్ని చాటుతవి. 1955 సం. లో బంధువులకు లొంగి కొండయ్యగారిని సపోర్టు చేయాలన్న నేను, 1952 సం.లో కొండయ్యకు పోటీగా ఎల్లా నిలబడుతానన్నాను? అప్పుడు లేదా ఆ బంధువుల ఒత్తిడి? బంధువుల వొత్తిడికి తలవొగ్గేటట్టయితే, జరిగిన ఎన్నికల్లో కొండయ్యకు వ్యతిరేకముగా ఎల్లాపని చేయగలిగాను?

శ్రీ గంగా రమణయ్య

1952 సం. ఎన్నికల్లో నేను కడలూరు జైలులో డిటెన్యూగా వుండగనే, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల, ఆపార్టీ బలపర్చు అభ్యర్థుల పెలక్షనంతా జరిగిపోయింది. పులత్వ వాదులుగాని, మతే తత్వవాదులుగాని కాంగ్రెసులో సీట్లు యివ్వక కాంగ్రేసుకి పోటీ పడాలను వారుగాని, పచ్చి అభివృద్ధి నిరోధకులుగాని-కాంగ్రెసుపు వ్యతిరేకమంటే వారినంతా బలపర్చుటకే కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది.

నెల్లూరు జిల్లా ఆత్మకూరులో బి. సి. కొండయ్యను, రాపూరులో నున్నా రమణయ్యను, అల్లాగే కమ్యూనిస్టుపార్టీ పోటీచేయని నియోజక వర్గాల్లో కాంగ్రెసుతో పోటీఅన్న వారిని బలపర్చుటకు తీర్మానించారు. ప్రచారంకూడా ప్రారంభించారు.

రాపూరు నియోజక వర్గంలో, నున్నా రమణయ్యగారిని కమ్యూనిస్టుపార్టీ బలపర్చాలని తీర్మానించగా ఆ నిర్ణయం పరికాదంటూ అదే నియోజకవర్గములోని వావూరు, పరిసరాల పార్టీ కార్మేడ్సు బాలూసాయుడుగారిని బలపర్చాలంటూ, కరపత్రంవేసి ప్రచారం ప్రారంభించారు. కుల్లూరు తిరిగేరు కార్మేడ్సు, బొల్లు నరసింహులెట్టిగారిని బలపర్చాలంటూ, కార్యక్రమంలోకి దిగారు. అట్టి పరిస్థితుల్లో 1951 సం. అక్టోబరు 22 తేదినేను జైలునుండి బైటకొచ్చాను.

కాంగ్రేసు పేరుతో కాదుపోటీ, అభివృద్ధి నిరోధకత్వానికి మాత్రమే. అధికసంఖ్యాకులకు అనుకూలమయ్యే ఒక కార్యక్రమాన్ని పెట్టి, అట్టి కార్యక్రమాన్ని అమలు జరుపుతాడని ప్రజలకు, మనకు నమ్మకముంటే, కనీస నీతి నిజాయితీవుంటే, అట్టివారినెవ్వరినైనా బలపర్చాలని నా అభిప్రాయం. యీ ఉద్దేశ్యాన్ని నేను జైలునుండి బైటకొచ్చినతరువాత స్పష్టం చేశాను. పార్టీ అనుసరించు విధానం సుద్దతప్పనికూడా తెలియజేసాను. కనీస కార్యక్రమాన్ని ఆమోదించాలి, ప్రజలకు వాగ్దానము చెయ్యాలి, అమలు జరుపుతాడని ప్రజల్లో ప్రాథమికనమ్మకమైనాచూడాలి, అట్టివారినే మనం బలపర్చాలి అని చెప్పాను.

ఆత్మకూరులో కొండయ్యనేకాదు, కావలిలో బత్తెవరామకృష్ణారెడ్డిగారిని, అల్లాగే మిగతావారిని పై హామీలు లేకుండా బలపర్చుటసబబు కాదన్నాను.

ఆత్మకూరులో నేను నిలబడి, కొండయ్యను వద్దన్నాననుకొందాము. యితర నియోజకవర్గాల విషయం ఎందుకుచెప్పాను? రాష్ట్రం మొత్తంమీద విషయంకూడా, ఎందుకు చర్చించాము?

ఆత్మకూరులో అన్నగాని, మరొకచోట యింకొకరుగాని, ఒకపాలసీ వుండాలనేదే నాఅభిప్రాయంగాని, అవకాశవాద దృక్పథం అనుసరించడంకాదు.

ఆలాగే రాపూరు నియోజక వర్గములో వాడు పార్టీ కార్మేడ్సు చెప్పే ముగ్గుర్లో ఏ ఒక్కర్ని సపోర్టుచేసినా, పార్టీ కార్మేడ్సు మూడు గ్రూపులుగా చీలిపోయే ప్రమాదము వున్నందున ఎవర్ని బలపర్చినా వారికి మేలు జరుగదు, పార్టీ నాశనమౌతుంది, అందువలన జయాపజయాలంచి, పార్టీనికాపాడుకొనను పార్టీయే పోటీ చేయాలనిచెప్పింది వాస్తవమే. యీ విషయం నాడు జిల్లాకమిటీకూడా గమనించే, పార్టీ పోటీపెట్టాలని నిర్ణయించింది. యీనాడు వక్రముగా చిత్రిస్తున్నారు.

వాడు బలపర్చుట సరికాదన్న కొండయ్యగారినే 1955 సం. ఎన్నికల్లో ఎందుకు సపోర్టు చెయ్యాలన్నాను? ఒక కార్యక్రమానికి ఆయన అంగీకరించాడు. అనేక ఒడుదుడుకులు వొచ్చినా, వూకదంపుడు కార్యక్రమాలు పాగిస్తున్నా-అసంబ్లీలో కమ్యూనిస్టు పార్టీతోనే వుండి పని చేసాడు.. సిద్ధాంత భేదాలున్నా - ఆర్డరు పెట్టుకోక సపోర్టుచెయ్యాలన్నాను.

జిల్లా పార్టీ నాయకులలాగ కుట్రతో, సంకుచిత ఆలోచనతో, రమణయ్య తమకు వంత పలికేట్లులేదు. కొండయ్యను చేరదీసి రమణయ్యను త్రొక్కాలని ఆవాడు; కొండయ్య తమ చెప్పుచేతుల్లో వుండేట్లులేదు, పైగా తమకన్నా ఆసంబ్లీలో రాణిస్తున్నాడు, అందువలన కొండయ్యను అణచుటకు శంకరయ్యను పురికొలపడం లాంటి తప్పుడు వ్యవహారాలకు నేనెప్పుడూ వ్యతిరేకమే. ఒక సిద్ధాంతి పార్టిలపగతోనే ఆవాడు, ఈవాడుకూడా నేను చెప్పాను.

అధికార వ్యామోహానికి, బంధుప్రీతికి నేను లొంగేట్టయితే, వెంకటగిరి నియోజకవర్గానికి పార్టీ అభ్యర్థిని నేనని తెలుస్తూకూడా, రాపూరుతో, కొత్త పార్టీలోకి వెళ్ళిన వెంకటగిరిని కలిపాను. గెలుపు గ్యారంటీచెప్పలేము. ఎవరినైనా బలపర్చవచ్చుని ఎందుకు చెప్పాను? తప్పనిసరిపరిస్థితుల్లో పోటీచేసినతరువాత, వెంకటగిరి నియోజకవర్గములో ఎన్నికల కార్యక్రమానికి అవసరమయ్యే డబ్బు యిస్తాము, గెలుపుకు గట్టిగా కృషిచేస్తాము, ఆత్మకూరులో-కొండయ్యకు అనుకూలముగా చేయవద్దు-కాని, వ్యతిరేకముగా చెయ్యాలని ఎవ్వరికి చెప్పవద్దు, అని వెంకటగిరి నియోజకవర్గములో పాంఫ్లెటముగా, ఆర్డరుగా బలమున్న ఒక వర్గము, ఎన్నో విధాల ప్రయత్నించినప్పుడు, అట్టిది వావద్ద ఎత్తవద్దు, అని ఎందుకు చెప్పాను? దీనితో వారి సంబంధాలుకూడా పోయి, వ్యతిరేకత ఎందుకు తెచ్చుకొన్నాను? అదే నియోజకవర్గములో ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థియైన, డి. సుందరరామానాయుడుగారి ఆస్తులు ఆత్మకూరులో కొండయ్యకు వ్యతిరేకముగా చేయసండేట్టయితే, సుందరరామానాయుడుచేత విత్‌డ్రాచేయించి నిన్ను బలపర్చాము అన్నప్పుడు, పార్టీ నిర్ణయానికి వ్యతిరేకముగా చేయుటకు వీలులేదు అని వారి పోటీని ఎందుకుతెచ్చుకున్నాను?

ఆత్మకూరులో కొండయ్యకు పోటీపెట్టుట అనాలోచితమని అభిప్రాయపడుతూ, నాకు వచ్చిన ఆదరణ, అవకాశాలుకూడాకాదని, ఆత్మకూరులో పార్టీనిర్ణయానికి తలవొగ్గి కొం

—కొరవ 11 చేతిలో

రేడియో పెండ్లికూతురు



రేడియో వారోత్సవాలసందర్భంలో 'భారతదేశపు వధువులు' అనే కార్యక్రమం ఏర్పాటుచేశారు. వివిధ ప్రాంతాల ఆచారాలలో ముస్తాబైన పెండ్లికూతుళ్ళు, ఆయా ప్రాంతాలసంగీతం వినిపిస్తుండగా, వేదికపై ప్రత్యక్షమై, సమావేశానికి హాజరైన మహిళలకు దర్శనమిచ్చారు. పెండ్లిపీటలమీదవున్న తమిళ వధువును చిత్రంలో చూడవచ్చు.

మణిపూరు కళాకారులు



రేడియో వారోత్సవాల సందర్భంలో సంగీత, నృత్య కార్యక్రమాలు ఏర్పాటుచేయబడ్డాయి. సంగీత నృత్యప్రదర్శనంచేస్తున్న మణిపుర కళాకారులను చిత్రంలో చూడవచ్చును.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును.
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు - 4. ఫోన్ నం 71354 రు.
శాఖ:- 7, సారంగపాణిగోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందుల షాపులలోను దొరకును

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణపిడిపొ
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, రుద్రివాతం, చన్ను, తిమ్మిర్లను త్వరగా గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో క్రెడిమార్కు గల ఔషధము మాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు - యింతకుమించినది ప్రపంచంలో లేదు.
ఒకవారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
'ఆయుర్వేద కేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాతనివారిణి (రిజిస్టర్డు) ఆయుర్వేద ఫార్మసీ, 222, కాకర్లవారిగది - నెల్లూరు.

● గోవావిషయంలో హేగ్ కోర్టుకు అధికారంలేదనే మన అనుమతి ఒకవైపువున్నా, విచారణ తప్పేటట్లులేదు. గోవాను సమర్థిస్తున్న పాకిస్థాన్ ప్రతినిధి ఒక న్యాయమూర్తిగావుండడం యిండియాకు నష్టదాయకం.

● పార్లమెంటులో రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లుపై జరుగుతున్న చర్చలో క్రొత్తదనము, క్రొత్తసూచనలు ఏమిలేవు. అంతకుముందే పార్లమెంటు బైట దీనిపై సమగ్ర చర్చ జరిగివుండడంతో, ప్రస్తుత చర్చపట్ల వుత్సాహం పోయింది. బహుభాషారాష్ట్రాల నిర్మాణం వెనుకబడి పోయినట్లే!

● కాంగ్రెస్ స్వీకరించిన సోషలిస్టు సమాజ ఆశయసాధనలో ఒక మెట్టు, బ్రిటిష్ అర్థికవేత్తచే సూచింపబడి, ప్రభుత్వ ఆలోచనలోవున్న ఆస్తిపన్ను. ఆదాయాన్ని దొంగలెక్కలతోదాచి, పన్నును ఎగవేసేమార్గం యీ ఆస్తిపన్నులో వెరకదు!

పోర్చుగల్ పిర్యాదు

ఇండియాలోని పోర్చుగీసు స్థావరాలలో స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన రెండుదీవులను పునరాక్రమించుకోడానికి తమ సైన్యాలు ఇండియాభూభాగం దాటుటకు అనుమతిని తిరస్కరించిందని ఇండియాపై అంతర్జాతీయ న్యాయస్థానానికి పోర్చుగల్ చేసిన పిర్యాదు త్వరలో విచారణకురానున్నది. ఈ విషయంలో ప్రభుత్వవైఖరినిగురించి మన పార్లమెంటులో ప్రశ్నలవర్షం బయల్దేరింది. దీనిపై అంతర్జాతీయ న్యాయస్థానానికి జ్యూరిస్ డిక్షన్ లేదని ఇండియా ప్రభుత్వం సవాల్ చేసినప్పటికీ, హేగ్ కోర్టు అందుకుసంబంధించిన పాక్ట్లను ప్రాథమిక విచారణ జరిపితీరుతుంది. పాకిస్తాన్ ప్రతినిధిగా హేగ్ కోర్టులో సర్ యమ్. జఫ్రుల్లాఖాన్, ఆశియా ఖండపు ఇరువురు జడ్జీలలోనొకరై వున్నారన్న విషయం విస్మరించరాదు. భద్రతా సమితిలోను, హేగ్ కోర్టులోను జఫ్రుల్లా పక్షపాత సక్కలిత్తుల వాదనలను మనం చవిచూచియున్నప్పుడు పోర్చుగల్ పిర్యాదు విషయంలో పాకిస్తాన్ పాత్ర, వైఖరి విస్పష్టమే గదా! 'తన శత్రువుకు శత్రువు తనమిత్రుడ'న్న చర్చిల్ సూత్రాన్ని పాకిస్తాన్ అనుసరిస్తూ గోవావిషయంలో పోర్చుగల్ ను సమర్థించడం జరుగుతున్నది. గోవా తగాదాలో పిర్యాదితో మిత్రిత్వం నెరపుతున్న పాకిస్తాన్ ప్రతినిధి హేగ్ కోర్టులో న్యాయాధిపతిగా వుండడాన్ని ఇండియా తీవ్రంగా ఆక్షేపించవలసి యుంది. హేగ్ కోర్టులో పోర్చుగల్ పిర్యాదు విచారణకు వచ్చినప్పుడు జఫ్రుల్లాఖాన్ అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తిగా వుండడం యిండియాకు పర్యవసానం అరిష్టదాయకం.



ప్రపంచయాత్రసాగిస్తూ గత 25 తేది నెల్లూరుకువచ్చిన పశ్చిమ జర్మనీవాసి ఉల్ఫ్రాంబ్లాక్సు,అతని చిన్నకారును యీ చిత్రంలో చూడవచ్చు.



అక్బర్ ఆస్థానంలోని నవరత్నాలలో ఒకరుగా వుండిన ప్రసిద్ధ గాయకుడు తాన్సేన్ సమాధి మధ్యభారత్ రాష్ట్రంలోని గ్వాలియర్ లోవున్నది. ఇటీవల జరిగిన వారి స్మారకోత్సవాల సందర్భంలో సంగీత ప్రియులు పెక్కుమంది ఆయన సమాధిని దర్శించి, ఆ వాగ్గేయకారునికి జోహార్లు అర్పించారు.

—ఈవారంలో—
మన దేశం

ఆటుపిమ్మట కొంతకాలంతర్వాత మహారాష్ట్రుల అభీష్టంప్రకారం బొంబయి భవిష్యత్తు ప్రజాస్వామ్యవిధానంద్వారానే పరిష్కరింపబడుతుందన్న ప్రధాని హామీ మహారాష్ట్రులకు సంతృప్తిని కలిగించిందనవచ్చు. ఇంతకంటే సముచితనిర్ణయం, బొంబయినగర విషయంలో

—తరువాయి 9 వ పేజీలో


రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యలు

రాష్ట్రాల పునర్నిర్మాణంబిల్లు లోక్ సభలో చర్చకువచ్చినపుడు, మొదట ఆశించినంతగా వేడి కలిగించలేదు. కొందరు పార్లమెంటు సభ్యుల వత్తిడివలనచర్చ మూడురోజులనుండి ఐదురోజులకు పొడిగింపబడిందే కాని, రాష్ట్రాల పునర్నిర్మాణసమస్యలు గడచిన కొలదిమాసాలుగా దేశంలో పత్రికలలోను, రాజకీయ వేదికలమీద సవివరంగా చర్చించబడినందున రాష్ట్రాల పునర్నిర్మాణబిల్లుపై పార్లమెంటు సభ్యులు క్రొత్తసూచనలు చేయలేకపోయారు. లోక్ సభ చర్చలలో బొంబయినగర భవిష్యత్తే ప్రధానంగా చర్చించబడింది, చర్చల సమయంలో ఒకదశలో ప్రతిష్టంభనఏర్పడ్డట్లు కనబడిందికాని, మహారాష్ట్రకుచెందిన పార్లమెంటు సభ్యులతో సంప్రదించిన మంత్రులు, అందులో వారొసగిన హామీలద్వారా బొంబయినగర సమస్య సౌమనస్యంగానే తేలిపోయింది. బొంబయినగరం ఇదుకు కేంద్రపాలితప్రాంతంగా ప్రారంభింపబడుతుంది.

విజయవాడ - గుంటూరు - నెల్లూరు - మద్రాసు

లారీ (పార్సిల్) రవాణా

మీ వస్తువులు భద్రంగా చేరాలన్నా - మీ సామాను సకాలంలో అందవలెనన్నా - సరిసు రేట్లతో వెంటనే ఏర్పాటు చేసికోండి - ముఖ్యంగా చెప్పతగినది : మీరు బుక్ చేయు ప్రతి వస్తువుకు మేము జవాబుదారీగా వుంటున్నాము. మా అల్ ప్రూఫ్ లారీలో ఒకసారి మీ సామాను తెప్పించుకొని చూడండి.



యు. బి. యస్. లిమిటెడ్, నెల్లూరు

—— గోడవున్ ఆఫీసులు ——

నెల్లూరు : ముండా వీధి — : టెలిఫోన్ 52,
గుంటూరు : 22/199 - కన్నవారితోట : " 171.
మద్రాసు : 162, - వాల్ టాక్స్ రోడ్డు : " 4440.
విజయవాడ : యునైటెడ్ లారీసర్వీసు - అంబరుకాల్వ : కృష్ణలంక.

జమీ ్రైతు

4—5—56 వేది శుక్రివారం
శ్రీ దుర్ముఖి చైత్రి బహుళ నవమి

నూతన పారి ్రశామిక విదానం

భారత ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రా మిక విధానం మిక్కిలి సాహసోపేత మైందనవలసియుంది. రెండవ పంచ వర్ష ప్రవాళిక విజయవంతం కావా లంటే క్రొత్త పా రి శ్రా మి క విధానం ఎంతేని అవసరం.

నూతన పారిశ్రామిక విధానం పరిశ్రమలన్నీ మూడు తరగతులుగా విభజించ బడినవి. ఆయుధాలు, రక్షణ పామగ్రి, ఇనుము, ఉక్కు, బొగ్గు, ఖనిజ తైలాలు, విద్యుత్ పరికరాల వుత్పత్తి వగైరా భారీ పరిశ్రమలన్నీ మొదటితరగతిలో వున్నాయి. ఈ పరిశ్రమలన్నీ ఇకమీదట ప్రభుత్వమే స్థాపించుతుంది. పోగా, ఖనిజ తైలా లు మినహా యితర తైలములు, మొదటిరకానికి చెందని ఇనుముకాని యితరలోహములు, రంగులు, ప్లాస్టిక్సు, గోడ్డురవాణా, ఓడల రవాణా మొదలైనవి రెండవతరగతికిచెందినవి. ఈ తరగతికిచెందిన కొత్తసంస్థలు ప్రభుత్వము ప్రైవేటు యజమానులుకలసి స్థా పి స్తా రు. క్రమక్రమంగా ఈ రంగంలో ప్రభుత్వ యాజ మాన్యం విస్తరిస్తుంది. పై రెండు తరగతులకు కెందని పరిశ్రమలన్నీ, మూడవతరగతిక్రిందకు వస్తాయి. ఈ రంగం పూర్తిగా ప్రైవేటు యజమానులకు వదలివేయబడ్డది. ఇవి నూతన పారిశ్రామిక విధానంలోని ముఖ్యాంశాలు.

కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం, పారి శ్రామికాభివృద్ధి వి ష యం లో దేశంలో వివిధప్రాంతాలకుగల హె చ్చు త గ్గు ల ను క్రమంగా తొలగించడం, పరిశ్రమల నిర్వ హణలో కార్మికులకు, టెక్నీషియన్లకు భాగ స్వామ్యం ప్రభుత్వం కల్పించడం, కొత్త పారిశ్రామికవిధానంయొక్క విశిష్టత అనాలె. కొత్తపారిశ్రామికవిధానం భా ర త ప్ర జ ల హర్షాతిశయాలను పొందుతుందనుటలో ఎట్టి సందేహంలేదు.

గోడ్డురవాణా ప్రైవేటువ్యక్తుల చేతుల్లో వున్నందువల్ల ప్రయాణీకులు బాధపడవలసి వస్తున్నది. దానిని ప్రభుత్వం వశపరిచుకోవ డమే సమంజసము.

కొత్తగా భారీపరిశ్రమలను స్థా పిం చా లంటే కనీసం ఐదేండ్లకు పైబడుతుంది. బొగ్గువంటి భారీపరిశ్రమను జాతీయంచేయడం ఆవశ్యక మౌతుంది. ఈ విషయంలో ప్రభుత్వమూనం శ్రద్ధాళువుకావడంలేదు. ఇలాంటివే కొన్ని భారీపరిశ్రమలు జాతీయంచేయవలసియున్నవి. ద్వి తీ య పంచవర్ష ప్రణాళిక విజయవంతం గావాలంటే యీ చర్యలు అత్యవసరం.

నూతన పారిశ్రామికవిధానంలో పబ్లిక్ రంగా నికి ప్రభుత్వం యిచ్చిన ప్రాముఖ్యతదృష్ట్యా ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పబ్లిక్ ప్రైవేటు రంగాలమధ్య కొన్ని సర్దుబాట్లు అవ సరమైయున్నాయి.

పారిశ్రామికాభివృద్ధి విషయంలో వివిధప్రాం తాలమధ్యగల అంతరములను, వ్యత్యాసా లను తొలగించడం ఎంతేని అవసరం. ఆంధ్ర మద్రాసులను శాశ్వతంగా తీసుకుంటే దాని అవసరం చక్కగా అర్థమౌతుంది. మద్రాస్ విశేషంగాపారిశ్రామికాభివృద్ధి జెం దిన ప్రాంతం. కాగా ఆంధ్ర దేశంలో వెచ్చించిన పరిశ్రమ ఒక్కటైనాలేదు.

భారీపరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మాంగనీస్, ముడియినుము విశేషంగా ఆంధ్ర దేశంలో లభిస్తున్నప్పుడు, కేంద్రప్రభుత్వం యీ ఖనిజ సంపదను వినియోగానికి తీసుక రాకపోవడాన్ని సమర్థించలేము.

ఏమైనా, నూతన పారిశ్రామిక విధానం దేశం యొక్క అభివృద్ధికి, ప్రగతిశ్రేయస్సుకు తోర్పడగలదు. ఈ పారిశ్రామికవిధానానికి యావద్భారతి ప్రజల సహకారం లభించ గలదు.

—బి. వి.

పల్లెలు - పట్టణాలు

★ నిడుబ్రోలు కళాశాల విద్యార్థుల అదర్శసేవ
★ గూడూరులో జూలలో నాటికలు, కవితాగోష్ఠి
★ పంచాయితీబోర్డుల ఎన్నికల ఫలితాలు
★ ఉలపాడు, ఆత్మకూరు, ఇందుకూరుపేట ఉన్నత పాఠశాలల వార్షికోత్సవాలు

నిడుబ్రోలు కళాశాల

నిడుబ్రోలు శ్రీ పాములపాటి బుచ్చి నా యుడు కాలేజి విద్యార్థులు, ఆచార్యులు అద ర్శవంతమైన సేవ చేస్తున్నారు. కేంద్ర సహా యం లభించిన రిక్రియేషన్ హాలు, ఆడిటో రి యంల నిర్మాణంలో, విద్యార్థులు, ఆచార్యులు తమ శ్రమదానంద్వారా యీ భవనాన్ని నిర్మించ దీక్షవహించారు.

కేవలం పెలవుల్లో యీ భవన నిర్మాణ నిమిత్తం, విద్యార్థులు చేర్చుకోబడి, అయిదు బృందాలుగా విభజించబడ్డారు. దీని ప్రారం భోత్సవం ప్రిన్సిపాల్ శ్రీ వి. గోపాలం గారిచే జరుపబడింది. ఎకనామిక్స్ లెక్చరరు శ్రీ యు. నాగేశ్వరరావుగారు శిబిర ఆఫీ సరుగా వుంటున్నారు. 25 మందితో చేరిన ప్రథమబృందం అప్పుడే కార్యక్రమానికుపక్ర మించింది.

ఈ సాంఘిక సేవాశిబిరానికి ఆచార్య రంగాగారు గత 27 తేది, కాలేజిదాత శ్రీ బుచ్చినాయుడుగారితోగూడా విచ్చేశారు. విద్యార్థులు, వుపాధ్యాయులు గావిస్తున్న సేవను ప్రశంసించి, యితర కళాశాలలకు యిది ఆదర్శవంతం కాగలదని రంగాగారు వుద్ఘా టించారు.

జిల్లా ప్లానింగు ఆఫీసరు శ్రీ యస్. మాలకొండయ్యగారు యీ శిబిరాన్ని దర్శించి, విద్యార్థుల మహత్తర కృషినిగూర్చి అభినం దించిరి.

ఈ శిబిరం డాక్ 16 వరకు వదుస్తుంది. శ్రమదానానికితోడు, వైజ్ఞానిక వినోదకార్య క్రమాలు, నాగేశ్వరరావు - జి. శ్రీమన్నారా యణగారల వుపన్యాసాలు వుంటున్నాయి.

—బి. వి.

* * *

గూడూరు సంస్కృతి సమ్మేళనము

డాక్ 7, 8, 9 తేదులలో నెల్లూరు. చిత్తూరు జిల్లాలకు పరిమితంగా, నాటక నాటిక పోటీలున్నూ, 10 తేది కవితాగోష్ఠి జరుపుటకున్నూ నిర్ణయింపబడి శ్రీమతి శ్రీ సిద్ధయ్యనాయుడుగారి ఆధ్యక్షతన ఆహ్వానసంఘం ఎన్నుకోబడింది. బహుమతుల వివరాలు, ఎక్కువ విశేషాలు సెక్రటరీ శ్రీ వి. వి. కృష్ణయ్యగారికి వ్రాసి తెలుసుకోవచ్చును.

* * *

పంచాయితీ ఎన్నికలు

కొలిమెర్ల:- గత 28 తేది ఎన్నిక జరిగింది. వెలికాని వెంకటనాయుడు, వడ్లమాని పూజ రత్తునాయుడు, కాలిబోగు బుడ్డయ్య, దేవర్ల చిన్నమాలకొండయ్య, వుసురుపాటి మస్తా నయ్య, కొండా తోశయ్యగారలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

—హనుమంతరావు

* * *

ఆరిమానిపాడు:- గత 28 తేది జరిగిన ఎన్ని కలలో గుంటుమడుగు రామరాజు, ముప్పాళ్ల బాలరాజు, వేములపల్లి సూర్యనారాయణ, రుద్రరాజు వెంకటరాజు, పసుటూరు పెంచ లయ్య (రిజర్వుడు), కొండూరు వెంకటరాజు, ముప్పాళ్ల నాగరాజాగారలు ఎన్నుకోబడ్డారు.

—రామకృష్ణయ్య

* * *

కుందాం:- 30 తేది ఎలక్షన్ జరిగింది. ప్రస్తుత ప్రెసిడెంటు ఎద్దుల వెంకటరెడ్డి, గిడ పతి సుబ్బరాయుడు, కొట్టు పండయ్య (రిజ ర్వుడు), సుందలపు చినవెంకటసుబ్బానాయుడు, సిదుకూరు చినవీరాస్వామిరెడ్డి, దొం డే టి ధర్మానాయుడు, పాదుర్తి సుబ్బ రా మా నాయుడుగారలు ఎన్నుకోబడ్డారు.

—రామకృష్ణయ్య

* * *

నేపాల్ రాజుపేరు

2 తేది పట్టాభిషేకం చేసుకున్న నేపాల్ మహారాజు పూ ర్తి పేరు చూడండి—

స్వస్తి శ్రీ గిరిరాజ చక్రచూడామణి యాదాయనేత్యాది విరిది శతావళి విరాజమానమానోన్నత ప్రోజ్వల నేపాల రాజ్య మహాధిపతి శ్రీమాన్ మహారాజాధి రాజ శ్రీ శ్రీ శ్రీ మహారాజ మహేంద్ర వీరవిక్రమజంగ్ బహదూర్ షా బహదూర్ షంషేర్ జంగ్ దేవాన వర సమాజవిజయినాం.

విరుదాలతో చేరిన యీ పేరులో 32 పదాలున్నాయి.

బండేపల్లి:- యువకుడు, ప్రస్తుతం అధ్య క్షుడుగావున్న పల్లంరెడ్డి రామసుబ్బారెడ్డి గారు, చింతగింజల రమణయ్య, అడపాల వెంకటయ్య, కసుమూరు రామయ్య, మేకల చిన వరదప్ప, గోపిరెడ్డి వెంకటసుబ్బయ్య, దార పోలయ్యగారలు 29 తేది ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. —వి. వి.

* * *

హైస్కూళ్ల వార్షికోత్సవాలు


ఉలపపాడు:- శ్రీ దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన గత 30 తేది జరి గిన వార్షికోత్సవంలో, శ్రీ వేమల పల్లి నారాయణగారు పారధర్మాలసంగూర్చి వుప న్యసించిరి. ప్రధానోపాధ్యాయులు శ్రీ నీల కంఠరావుగారు పాఠశాలఅభ్యున్నతికి సహాయం అర్థించిరి. సారస్వతసంఘ కార్యదర్శి తిరుపతి నివేదిక చదివాడు. వైజ్ఞానిక ప్రదర్శనలు, ప్రయిజుల బహూకరణ జరిగింది.

—యస్. యల్. నరసింహారావు

* * *

ఆత్మకూరు:- హైస్కూలు అష్టమ వార్షికోత్సవం కావలి డిస్ట్రిక్టకలెక్టరు శ్రీ కె. వెంకటవలంగారి అధ్యక్షతన జరిగింది. హెడ్మాస్టరు శ్రీ చెన్నారాయుడుగారు విద్యార్థులకు గృహవసతిలేనిదానివల్ల స్కూలుకు

—కొరవ 8 వ పేజీలో



పునర్నిర్మాణం గావించబడిన కాదవలూరు క్రొత్త హైస్కూల్ ప్రారంభోత్సవంగావించబడింది. ఆ సందర్భంలో గొప్ప బహిరంగ సభజరిగింది. ప్రజలు, అధికారులు, అనధికారులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఆ సభలో హైస్కూలు వర్కును ఇన్స్పెక్టరు శ్రీ జి. రామస్వామిగారు హైస్కూళ్ళవారి పరీక్షాఫలితములకు కల్పిస్తున్న విశేష సౌకర్యాలను సోదాహరణంగా వివరించారు.

ఈ ప్రారంభోత్సవ సందర్భంలో తీయబడిన పై చిత్రంలో ఎడమ వైపునుండి మూడవవారు రామస్వామిగారు, వారి ప్రక్కన భవన నిర్మాణం గావించిన కంట్రాక్టరు శ్రీ కట్టంరెడ్డి చంగారెడ్డిగారు వున్నారు.

భారీపరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మాంగనీస్, ముడియినుము విశేషంగా ఆంధ్ర దేశంలో లభిస్తున్నప్పుడు, కేంద్రప్రభుత్వం యీ ఖనిజ సంపదను వినియోగానికి తీసుక రాకపోవడాన్ని సమర్థించలేము.

ఏమైనా, నూతన పారిశ్రామిక విధానం దేశం యొక్క అభివృద్ధికి, ప్రగతిశ్రేయస్సుకు తోర్పడగలదు. ఈ పారిశ్రామికవిధానానికి యావద్భారతి ప్రజల సహకారం లభించ గలదు.

—

కావలి-కనుపూరుకాలువలకు భరతవాక్యం!!

నందికొండ పూర్తిగానిదే వాటి ప్రసక్తిలేదని శ్రీ సంజీవరెడ్డిగారి ప్రకటన

బ్రాహ్మణక్రాక రోడ్డు, పెమ్మారెడ్డి పాళెం పాఠశాల భవన ప్రారంభోత్సవం; కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ హాస్టలు భవనానికి శంఖుస్థాపన; రేబాల పట్టాభిరామరెడ్డి పారిశ్రామిక భవనప్రారంభోత్సవం

ఈ నెల 2 తేది ఉ॥ 9 గం॥ నుండి రాత్రి 9 గం॥ వరకు నిర్విరామంగా ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నెల్లూరు పట్టణం, కావలి, కోవూరు తాలూకాలు పర్యటించారు. ఉపముఖ్యమంత్రివెంట ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారలు, శ్రీ నల్లబోతు చెంచు రామానాయుడు, వంగల్లు కోదండరామరెడ్డి, బెజవాడ గోపాలకృష్ణారెడ్డి శాసన సభ్యులు, జిల్లా అధికారులు పర్యటించారు.

బ్రాహ్మణక్రాక-కొత్తపాళెం రోడ్డు ప్రారంభోత్సవం

2 తేది ఉ॥ 10 గం॥కు కావలితాలూకా బ్రాహ్మణక్రాక - కొత్తపాళెము రోడ్డుకు సంజీవరెడ్డిగారు కొత్తపాళెము గ్రామములో ప్రారంభోత్సవము చేశారు. ఈ ప్రారంభోత్సవానికి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఉపన్యసించారు. బ్రాహ్మణక్రాక పంచాయతీ తరఫున గ్రామ అవసరాలనుగూర్చి శ్రీ వంటేరు వరదారెడ్డి గారు మెమోరాండం సమర్పించారు. సోమవరప్పాడు పంచాయతీ తరఫున, కావలి తాలూకా కాంగ్రెసు తరఫున శ్రీ బండి బాలాంజనేయరెడ్డిగారు మెమోరాండములు సమర్పిస్తూ పెన్ననుండి కావలి కాలువను సత్వరంగా శాంక్షన్ జేసి త్రవ్వించాలని మంత్రిగారిని కోరారు. పై కోర్కెలన్నిటికీ శ్రీ సంజీవరెడ్డిగారు సముచితరీతి సమాధాన మిచ్చారు. కావలికాలువ యిప్పట్లో రాదని ఖచ్చితంగా చెప్పారు.

"ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి, మీ నాయకుడు శ్రీ గోపాలరెడ్డి. వారు కావాలనుకుంటే చేయవచ్చు. వారడబ్బుయిస్తే నాలుగు సంవత్సరాలలో అయ్యేపనిని రెండు సంవత్సరాలలో పూర్తిచేస్తాను" అన్నారట సంజీవరెడ్డి గారు.

పెమ్మారెడ్డిపాళెం

కోవూరు తాలూకా పెమ్మారెడ్డిపాళెం లో, స్థానికాభివృద్ధి ప్రణాళికక్రింద శ్రీ కోడూరు వెంకటసుబ్బారెడ్డి పుత్రులు కృష్ణారెడ్డి- శ్రీనివాసులురెడ్డిగారలు వారితండ్రిగారి జ్ఞాపకార్థం కట్టించియిచ్చిన ప్రాథమిక పాఠశాల భవనానికి ఉపముఖ్యమంత్రి 2 తేది మ. 12 గం. కు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ శ్రీ నీలం సంజీవరెడ్డి నాయకత్వాన్ని, కార్యదీక్షను, పట్టుదలను కొనియాడారు. సోమశిల ప్రాజెక్టునుగురించి శ్రద్ధ వహించవలసినదిగా ఇర్రిగేషను మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిని కోరారు. ఈ పాఠశాల త్వరలో హైస్కూలు కావాలని ఆశీర్వదించారు.

పిమ్మట శివారెడ్డి రచించిన పద్యరత్నాలను వాకాటి పెంచలరెడ్డిగారు చదివారు. స్కూలు కమిటీ తరఫున మంత్రిగారికి శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి స్వాగతమిచ్చారు. పెమ్మారెడ్డిపాళెం యువజనసంఘం తరఫున శ్రీ దువ్వూరు వేణుగోపాలరెడ్డిగారు వినతి పత్రమును చదివి మంత్రిగారికి సమర్పించారు. గ్రామ హరిజన క్రైస్తవ కాంగ్రెస్ సంఘం, కొత్తవంగల్లు రైతులు వినతి పత్రాలను సమర్పించారు.

పిమ్మట శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ కమ్యూనిస్టులను తీవ్రంగా విమర్శించారు.



కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయంలో ప్రవేశించగానే, శ్రీమతి పొణకా కనకమ్మ గారు స్వాగతమిచ్చారు. 2 తేది మ. 4-30 గం. కు కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ హాస్టలు

శల విరాళంతో కట్టించియిచ్చిన పారిశ్రామిక విద్యాలయభవనానికి ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవంచేశారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షతవహించారు. కలెక్టరు శ్రీ మొహిలుల్లా నివేదికనుచదివి, స్థానికాభివృద్ధి ప్రణాళికక్రింద ప్రభుత్వం ఐదువేల రూపాయలువిరాళమిచ్చారని చెప్పారు. అనాథశరణాలయకమిటీ కార్యదర్శి శ్రీ గుర్రం సుబ్బరామయ్య దేశంలో నలుమూలలనుండి వచ్చిన సందేశములను, కమిటీ నివేదికను చదివారు. ఉపముఖ్యమంత్రికి ఒక మెమోరాండమును సమర్పించారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు శ్రీ రేబాల సుజాతమ్మగారు ధర్మంచేసే తమభర్త సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నందుకు ఆమెను అభినందించారు. అనాథశరణాలయ నిర్వాహకులు శ్రీ చెంగన్నకు "జనరల్ చెంగన్న" అని బిరుదుప్రదానంచేశారు. శరణాలయం దినదినాభివృద్ధి చెందాలన్నారు.

ప్రకాశంగారి మంత్రాంగ ఘనకార్యాలప్రశంస:

ఈ దేశంలో కమూనిష్టులకు భవితవ్యంలేదని చెప్పారు. రైతులకు భూస్వాములకు తారతమ్యం వివరిస్తూ, కష్టించి దున్ని పండిచేవాడే రైతు అన్నారు. భూస్వాముల రోజులు పరిపోయాయనీ, భూసంస్కరణలు త్వరలో అమలు జరపబడతాయనీ, లేకపోతే దేశంలో శాంతివుండదనీ చెప్పారు.

క్రొత్తగా నిర్మితమైన పాఠశాల భవనంలో శ్రీ కోడూరు వెంకటసుబ్బారెడ్డిగారి చిత్రపటమును శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఆవిష్కరించారు. పిమ్మట రాజకీయాలను ముచ్చటిస్తూ శ్రీ సంజీవరెడ్డిగారు విశాలాంధ్రనిర్మాతయనీ, ప్రజాసేవయే మాధవసేవయనే పరమావధిగా పనిజేస్తున్నారనీ, భిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని ఏకంచేశారనీ, ప్రకాశంగారు

స్థానకు ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శంఖుస్థాపన గావించారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డిగారు శ్రీ పొణకా కనకమ్మగారు ఏండ్లతరబడిగా పడుతున్న శ్రమ, చేస్తున్న కృషి, సేవలను కొనియాడారు. కనకమ్మగారివంటి ఆదర్శ మహిళలు ప్రతిమండలానికొకరు కావాలని అన్నారు. శ్రీ కనకమ్మగారి కృషికి ప్రభుత్వము, అనధికారులు హెచ్చుగా తోడ్పడాలని ఉపముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. శ్రీమతి కనకమ్మగారిని యిట్టి ఉత్తమ సంస్థల నెలకొల్పుతున్నందుకు అభినందించారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, స్త్రీలకు సంబంధించిన అన్నిసంస్థలు

అనాథ శరణాలయ పారిశ్రామిక విభాగ భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ రేబాల సుజాతమ్మ ధర్మాన్ని కొనియాడారు. రేబాల వారి ధర్మాలు యితరులకు మార్గదర్శం కావాలన్నారు. చెంగన్న సేవలను ప్రశంసించారు. చెంగన్నలాంటి నిర్మాణ కార్యకర్త ప్రతి వూరికి ఒక్కడుంటే ఎంత బాగుంటుంది? అన్నారు. జీవితంలో రాజకీయ ఒడిదుడుకుల నుండి తొలగినవాడు యిలాంటి అనాథ శరణాలయాన్ని నిర్వహించడం తన అభిమతమన్నారు శ్రీ సంజీవరెడ్డిగారు.

శ్రీ రేబాల పట్టాభిరామిరెడ్డి, సుజాతమ్మ గారల చిత్రపటములను శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ఆవిష్కరిస్తూ రేబాల పట్టాభికి అనపత్యదోషం యుక్తవయస్సులో

గోపాలరెడ్డిగారి విధానాలమీద పరోక్షవిమర్శ

ముఖ్యమంత్రిగా సారథ్యం వహించి రాష్ట్రాన్ని ముందుకు గొనిపోయారనీ, యావదాంధ్రులో సంజీవిరెడ్డిగారిపట్ల ప్రజలు విశేషాభిమానాలు చూపుతున్నారనీ, శ్రీ సంజీవరెడ్డిగారిలో కార్యదీక్ష, దూరదృష్టి, శీలం, త్యాగంవున్నాయని, సంజీవరెడ్డిగారు విశాలాంధ్రకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు మెండుగా వున్నాయనీ, నాయకత్వమంటే ఎత్తుపొడుగూ కాదనీ, అక్కడికక్కడికి బ్రహ్మాండముగా ప్రయాణం చేస్తే నాయకులు గారనీ చెప్పారు. పెన్నవంతెన కట్టడానికి 8 ఏండ్లు తీసుకొంటే, కృష్ణా రెగ్యులేటర్ బ్రిడ్జి కట్టుటకు రెండేళ్లు పట్టిందనీ, దీనినిబట్టి శ్రీ సంజీవరెడ్డిగారి చురుకుదనం, కార్యదీక్ష తెలుసుకోవచ్చుననీ చెప్పారు.

శ్రీ దేవళ్ల రాధాకృష్ణారెడ్డిగారి వందన సమర్పణంతో సభ ముగిసింది.

ఉపముఖ్యమంత్రి గౌరవార్థం కోడూరు వెంకటకృష్ణారెడ్డి సోదరులు ఘనంగా విందొసంగి సత్కరించారు.

పారిశ్రామిక విద్యాలయం

ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు

ఒకచోటనే వుండాలని, మునిసిపాలిటీచేత శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయానికి స్థలం దానంచేయడం జరిగిందన్నారు. కనకమ్మగారి అవిరళ కృషివల్లనే యింతత్వరలో పారిశ్రామిక విద్యాలయ భవననిర్మాణము జరిగిందనీ, అందులకామెను అభినందించవలసి యుందనీ చెప్పారు. ఈ పాఠశాల సహాయార్థమై త్వరలో ఒక నాటకప్రదర్శనం జరుగనున్నదనీ, ఆ ప్రదర్శనమునకు అధికారులు, అనధికారులు అందరూ తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు. స్థానికంగా యీ విద్యాలయానికి తగు ప్రోత్సాహం లభించగలదని ఆశిస్తున్నానన్నారు.

శ్రీ వెల్లూరు వెంకట్రామానాయుడుగారు కస్తూరిదేవి విద్యాలయ స్థాపన, కనకమ్మగారి కృషిని వివరించారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారిని ప్రశంసించారు. విద్యాలయ భవననిర్మాణమునకు విరివిగా సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

అనాథశరణాలయం

నెల్లూరు అనాథ శిశుశరణాలయంలో శ్రీ రేబాల సుజాతమ్మగారు తమభర్త కీ. శే. రేబాల పట్టాభిరామిరెడ్డిగారి జ్ఞాపకార్థం 10

కలిగినందుకు విచారిస్తూ శ్రీ సుజాతమ్మ ధర్మనిరతిని ప్రశంసించారు. చెంగన్న సేవాదీక్షను ప్రశంసించారు. రేబాల పట్టాభి దంపతుల ధర్మాలు ఔదార్యం యితరులకు మార్గదర్శకం కావాలని కోరారు. రేబాలవారి ఉదారం యింతటితో ఆగకుండా అనేక యితర సంస్థలకు తోడ్పడాలనే తన కాంక్షను వెలిబుచ్చారు.

బాలికల నాట్యప్రదర్శనం, బాలకుల స్కౌటు ప్రదర్శనానంతరం, శ్రీ గుర్రం సుబ్బరామయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఆర్.యస్.ఆర్.యం. హైస్కూలు వార్షికోత్సవం

ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హైస్కూలు ఆవరణలో ప్రవేశించగానే నేషనల్ కాడెట్ కోరు యూనిట్ విన్యాసం జరిపింది. యన్. సి. సి. కాడెట్టును తనిఖీచేసి శ్రీ సంజీవరెడ్డి వారి వందనాన్ని స్వీకరించారు.

శ్రీ రేబాల సుందరరామిరెడ్డి మునిసిపల్

—రెండవ పేజీలో

నెల్లూరు వచ్చిపోట్లు

విమర్శకుడు

కావలిసబ్‌కోర్టు

సైదాపాటూరులోని భద్రకాళీదేవి జాతరలో ఏర్పడిన, తిరిగి ప్రజలకు కానీ, వెల్లూరు దేవస్థానానికి అందజాటులో లేకుండా కాజేసినదేవి అందరికీ బహిరంగమే కదా. ఇపుడీ దేవి భక్తులకు ఇక్కట్లు తొలగించడానికి, ఇకి వెల్లూరు పట్టణంలో ఒక ఉపకోర్టును ఏర్పాటుచేయబడింది. ప్రారంభోత్సవం 1 వ తేదిన నిరాఘాటంగా జరిగింది. ఈ స్థానానికి దివంగత ఆనందాన్ని, కావలి చరిత్రను అపహరిస్తున్న కొందరికి, అంతటితో సంతృప్తిపడక వెల్లూరు వారిపై ఈర్ష్యతో కుళ్ళుకొంటూ ఉన్నారు. ఇక వెల్లూరు ప్రజలు తమ కోర్టుకు తామే యజమానులమని, ఇకపై ఎవరూ ఏమీ చేయలేరని ఆనందించవచ్చును.

ఆంధ్రజనత

శ్రీ జె. వి. కొండయ్యగారి ప్రభావపూర్ణ పాదక్షేత్రావ ఆంధ్ర ప్రజాపరిషత్పార్టీ ఆధికార వారపత్రికగా ఆంధ్రజనత మే 1 వ తేదిన వెల్లూరులో ఉద్భవించింది. ప్రారంభోత్సవం 1 వ తేదిన నిరాఘాటంగా జరిగింది. వ్యక్తిగతి విమర్శలకు తావివ్వకుండా, ప్రజాసమస్యలను, ప్రభుత్వ విధానాలను నిర్భయంగా విమర్శించడమే ఆంధ్రజనత ధ్యేయమని సంపాదకులు ప్రకటించారు. ఆంధ్రజనత ఉద్భవించడం ఆనందదాయకమే. ఆంధ్రజనత ఉద్భవించడం ఆనందదాయకమే. ఆంధ్రజనత ఉద్భవించడం ఆనందదాయకమే.

విజయాప్రెస్

మనిపిపర్ కాన్సిలరున్నూ, జిల్లా కాంగ్రెస్ ఆఫీసుబేరర్ అధ్యక్షుడున్నూ, ఏ. పి. సుబ్బారెడ్డిగారి కుమ్మక్కు ఫలితాన్ని ఆయువపి. వి. సుబ్బారెడ్డిగారి "విజయాప్రెస్" మే 2 వ తేదీ పూజా కార్యక్రమంతో ప్రారంభోత్సవం జరుపుకున్నది. పండిత రెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

నుంచి గారు మోటారు ప్రమాదంలో మిషన్ పరిధిపడి. ఆ మిషన్‌లో, పాల్గొనడానికి మంత్రిగారికి, శ్రేయోభిలాషి-మిత్రుడు ఏ. పి. రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ కొంత ఆన్న అయింది.

పి. వి. సుబ్బారెడ్డిగారు మంత్రిగారికి ఆహ్వానం పలుకుతూ పెద్దలకు వేసిన విందులో పాల్గొన్నారు.

అభ్యుదయమోయ్.

"మందాకిని" సంపాదకుని విూద కేసు

"తెలుగుజనత" సంపాదకుడు మహమ్మద్ ఇస్మాయిల్, 4-4-56 తేది "మందాకిని"లో తెలుగుదేశ మంత్రులపైన్నిజానికిలేనిచేదాకల ప్రచారం చేసినందుకు, వెల్లూరు ఆడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఆపకీర్తినష్టం కేసు పెట్టారని, విచారణకు మే 15 తేదికి రావాలిగా కేసు బదిలీ చేసినట్లు తెలుస్తున్నది.

వెల్లూరుజిల్లా జర్నలిస్టు ఆసోసియేషన్ ప్రతినిధులు ఈ విషయమై పత్రికా రంగ యిలెలుగుల్లో పూర్తి వివరాలు వెలువడవలసి వుంది. గతంలో కొందరు మధ్యవర్తులు ఈ వ్యవహారంలో సామరస్యానికి కృషి చేసి, అక్కడివరకు ప్రయత్నాలు జరిగినట్లు వినికిడి. ఈ విషయమై ఏర్పడ్డ గుప్పుమ వదంతులు పుట్టుకురాకుండా ఉండేందుకు ఈ వివరాలు ప్రచురించడమైనది.

డాక్టర్ మోదీ నేత్ర చికిత్సాకేంద్రం

— విరాలు —

నేత్ర కేంద్రానికి విరాళాలిచ్చిన దాతలు.

శ్రీ పాన్నలూరు	రెడ్డి	రు 500
,, పెద్దలేటి	వెంకటకృష్ణారెడ్డి	,, 300
,, పుణుగుచేటి	సిద్ధయ్య	
	నాయుడు	,, 300
,, మూగుంట	సుబ్బరామిరెడ్డి	,, 300
,, దొన్న	అన్నారెడ్డి	,, 250
,, కాటంరెడ్డి	రామిరెడ్డి	,, 200
,, ఆటైడ్	ఎక్స్‌పోర్ట్స్	,, 200
,, పి.	రమణారెడ్డి	,, 200
,, ఆక్.	యస్. రెడ్డి కర్	,, 150
,, వెజవాడ	సుబ్బారెడ్డి	,, 116
,, మూకా	ఎక్స్‌పోర్ట్స్	,, 116
,, చి.	వారపరెడ్డి	,, 116
,, పూడి	వీరకాటయ్య	,, 116
,, కందుకూరు	సుబ్బారాయుడు,	116
,, నుంచెర్ల	సుబ్బారాయుడు	,, 100
,, కేతి రామకృష్ణయ్య (కేతురాజు) ఆధిమ వంతో ఆయన చితోంగా—		,, 15

రులకు తోటివారి వికాసాభివృద్ధికై వివిధములలో వీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో సహకరించమని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇప్పాయింట్ అధ్యక్షుడుగా వరుసుండిన "తెలుగుజనత" ఆంధ్రపత్రిక సంపాదకులు వీరు పై పోయారు. ఆంధ్రపత్రిక అభ్యుదయాన్ని ఆంకాంక్షిస్తూ.

గవర్నరు రాక

ఆదివారం రోజు ఉదయం 14 వేది గూడూరులోని విజ్ఞానశాస్త్రాభివృద్ధిని విద్యాలయాన్ని, స్టేటింగ్ ఫుట్‌బాల్ పోటీలను ఆంధ్రప్రదేశ్ గవర్నరు

సీజన్ ప్రారంభమైంది!

★ ★ ★

ఎముకల పిండి - సూపర్ ఫాస్ఫేట్
వాడుటకు సీజను ప్రారంభమైంది -
రైతులు త్వరపడవలెను

* * * *

ఆంధ్ర బోవిమిల్ ఫెర్టిలైజర్ కంపెనీ

బ్రోడుపేట :: వెల్లూరు

ఫ్యాక్టరీ : కొడవలూరు.

? స్థానం పారంగధర

2-6-56

వివరాలు తర్వాత

తుల మహాకాణాన్ని ప్రారంభించడాన్ని ఆపివండించారు. ఆంటే సైద్యవిధానం తెలియని వాకించే సైద్యవిధానం తెలిసినవాయనం తుల మహాకాణంగా వుండగం వుత్తమ మని అర్థం.

తుపాను

ఇటీవల తుపాను వాతావరణం వుంటే గాని వెల్లూరుమ వర్షం మరవని గతిపట్టింది. ఆ తుపానైనా కార్తీకమాసంలో వచ్చేది. యీ పంచక్రోశం ఏప్రిల్ 29 తేదీకే రావడం గమనార్హం. తొలకర్లు పంటలమీద దళారీ తుపాను కావడం విచారకరం. ఈ తుపానువల్ల ఎక్కడ్రపమాదం లేకపోయినా వైశాఖంగారికి వప్పుమాత్రం కావలసినంత తెప్పించింది. మామిడి కాయలు, గజనిమ్మకాయలు, మంచినిమ్మ కాయలు పూర్తిగా రాలిపోయినవి. ఆరటి చెట్లు ధ్వంసమైనవి. వేలకొద్ది పనమాకం కావలసిన తోటలన్నీ పాడయిపోయినవి. రాలుకొట్లు పూరిండ్లు శిలమట్టమయినాయి. కొన్ని రాకపోకల ఆటంకాలు ఏర్పడినవి. సూర్లూరుపేటకు వమీపంగా వైసంగాన్నుకు కొద్దిపాటి గండిపడ్డదట. పెన్నా, కండ్లేరు, పంబలేరు, స్వర్ణముఖి, కాళంగి మొదలగు నదులకు కొద్దిపాటి నీరుహాడా వచ్చింది. ఈ విధంగా వచ్చిపెట్టిన తుపానుకేవరకు నమస్కారములు.

హోమియోపతి వైద్యసభ

ఖండవల్లి కృష్ణారావుగారి అధ్యక్షతన నుండల హోమియోపతి వైద్యసభ 28 వేది వెల్లూరులో జరిగింది. ఆంధ్రరిపబ్లిమియో వైద్యవంధం ఆ ధి ప తు లు చాలా తోటి వేత్రాలాగాయ వభలోపాల్గొన్నారు. వీని ఆవరణ విషయంలో ప్రభుత్వాధి ప్రాయాలూ, తిలెక్షేత్రం ఉదిత్వవ్యాలు కమిటులలోగల భాగస్వామ్యాలూ విషయ మంగా చర్చించింది. తోటరెడ్డి వ్యక్తి రిష్టాయ మున్ను ప్రముఖులు చూస్తారు. చదువుకోవడానికి ఎవరంత్రి వెంకట్రావ్ శాస్త్రిగారు వభికులకు విందుకొంది.

తిరుపతిరెడ్డి కార్యదర్శి ఆన్నట్లు వివిధ సభ్యులలో చిక్కుబొక్కలు తీసి వైద్య విద్యా వాస్తవికత చికిత్సావిధానతీరికే వారి విశ్వాసాన్ని రుజువుచేసుకొనుట మందిరికి ఆధి ప్రాయంతో మేమూ ఏకీభవిస్తున్నాము.

రేబాల కోదండరామిరెడ్డిగారి ధర్మ సంపుము

మోహనులలో ఏర్పడిన యాధర్మము ఘం గత 23 వంతర్వికాలలో వీరుమను ట్రస్టీలకు చదువు ఇవ్వదు ట్రస్టీలచే విద్య నేర్పబడుతూనే వుంది. 29-4.56 తేదీన జరిగిన ఎన్నికలలో వారిలోవ్యక్తులకాదు ఏర్పాను పథ్యులు ధర్మకాణి పునర్వేకరం పొందిరి. గతంలో మరిలోయి గత కాలంలో జరిగిన మంచి పెద్దలను వమగిన భావంతో సరిచేసుకొని మంచి జరిగేలాగ నీ కార్యక్రమాన్ని నిర్వహించుకొని ఉత్తమ పద్ధతిలో ఆధ్యదయకరంగా ధర్మ వంరంగా జయప్రదమగా యిని తోరు చున్నాము.

జిల్లాలో వెల్లూరున్ను ఆనతి కంచప్ప మేస్త్రి బ్రిక్షి ఒకటి, యిక్కడి పెద్ద దనుమానం రాకినది. వారి ఆకమిత్వాన్ని మా కందప్ప మేస్త్రి ట్రస్టీలు మున్నగువారు ఖలికారా ఏకవ్యక్తిస్వంతకే పూనుకున్నది. ఆయితే దిమ్మనుకు ఆస్కారంలేదు కొండి. తిక్కిన యిక్షరిధర్య మేము వమర్థం చరిక్కున్నాము. ఈ వెల్లూరు ఆట్టుగాక విజ్ఞాన కేరాల రేకుండరామిరెడ్డిగారి వల హాగా అందరూ వహిరిచి వంరంభిర్యంగా తిక్కిన బాధ్యతను విశ్వాసాయుగాయని ప్రార్థన.

పంచాయితీ ఎన్నికలు

తే 11 వేది నుండి వెల్లూరునకు జిల్లా పంచాయితీ ఎన్నికలు తొలి కాలాపోలింగు జరుగుతుంది.

ధర్మ

పాడ్యమి 15 వేది

పాడ్యమి

వ్యాపారి 12 వేది

కనిగిరి

పొట్లగూడూరు 12 వేది.

కందుకూరు

పద్మవ 12, వెలుగూరు 14, ధర్మవరం 16, లింగవనుద్రం 12 వేది.

కావలి

నుంగమూరు 13, నుద్దకూరు 15, పాయి వేలు 17, వలిగండ్ల 19, నుద్రకోల 21 వేది.

ఉదయగిరి

దుత్తలూరు 13, నుండెమవల్లి 15, వింగాలకట్టపల్లి 17 వేది.

ఆత్మకూరు

అల్లిపాడు 12, బండారుపల్లి 12, రిరు 14, జమ్మనరం 14, వాలిలి 16, కొండమరికోడూరు 16, అనుదనుద్రం 18 వేది.

కోవూరు

వెములపల్లి 13, పుంటి 15 వేది.

నెల్లూరు

కొల్లూయపల్లి 11, ఇక్వేపల్లి బిట్ (1)11, పొత్తి పాలూరు 13, రోలపల్లి 15, తుమూరు బిట్ (1) 17, యింటుకూరుపేట బిట్ (11)19, పాత్తేపాలెం 21, బకపూరం 24, కొమ్మలూరు 26, అంబాపురం 28, కృష్ణాపట్నం 30 వేది.

గూడూరు

రిక్కవరం 12 వేది.

రాపూరు

కలుపల్లి 11 వేది.

వెంకటగిరి

కరలిపాలెం 11, వెంకమిడి 13, కేనూరు 15 వేది.

సూళూరుపేట

యాసూరి 11, అచ్చివేడు 13 వేది.

కావలి కాలువ రాయబారం

కావలికాలువ విషయమై శాసనసభ్యుడు శ్రీ లక్ష్మీ నారాయణ్ణాయుడు, కందుల్ల నుబ్బారాయుడు, పుణ్యాల కృష్ణారెడ్డి, నరిగి వేణు కిల్లీరాయణాలను వెంట పెట్టుకొని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ధర్మకర్తలలో ఒక్కరైన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారిని కలిసి విషయాన్ని వివరించారు. ఆయన వీరి విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలిస్తానని చెప్పారు.

చిక్కన జయంతి

వెల్లూరు పబ్లిసిటిసమాజంవారి యాజమాన్యంలో యీ నెల 21 వేది నాడు స్థానిక టౌన్‌హాలులో చిక్కన జయంతి జరుగుతుంది. సుప్రసిద్ధ తెలుగు రచయిత్రి అయిన చిక్కన తెలుగు సాహిత్యానికి చేసిన సేవను గురించి ఆ రోజు సభలో ప్రసంగాలు జరుగుతాయి. ఆ సభలో ప్రసంగించడానికి ఆహ్వానించబడిన ప్రముఖులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీ దివాకర్ల వేంకటావధాని, శ్రీ ఆదిభట్ల నారాయణదాసు, శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీ ఆరుద్ర, శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రి, శ్రీ వేదుల సూర్యనారాయణశాస్త్రి, శ్రీ ఆచార్య ఫణీంద్ర, శ్రీ ఆచార్య దివాకర్ల వెంకటావధాని, శ్రీ ఆచార్య పింగళి లక్ష్మీకాంతం, శ్రీ ఆచార్య జి. వి. సుబ్బారెడ్డి, శ్రీ ఆచార్య ఎస్. వి. జోగారావు, శ్రీ ఆచార్య ఎన్. వి. రాఘవాచార్యులు, శ్రీ ఆచార్య ఎస్. గంగప్ప, శ్రీ ఆచార్య ఎస్. వి. రామారావు, శ్రీ ఆచార్య ఎస్. వి. రామారావు, శ్రీ ఆచార్య ఎస్. వి. రామారావు

పల్లెటూళ్లు

(4 పేజీ తరువాయి)

జరుగుతున్న నష్టాన్ని వివరించారు. విద్యార్థులకు హితోక్తులుపలికారు అధ్యక్షులవారు. మామూలు నాటకప్రదర్శన, బహుమతుల పంపకి కార్యక్రమం జరిగిపోయింది.

—గ్రిద్దలూరు ఉమామహేశ్వరరావు

* * *

ఇందుకూరుపేట:— మాగుంట కోటారెడ్డి వున్నత పాఠశాల జయంత్యుత్సవం గత 28 తేది మండల శ్రీ విద్యావ్యాప్తికి కృషిచేసిన దేశభక్తాగ్రాలు, కవయిత్రి శ్రీమతి పొణకా కనకమ్మగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్లానింగు ఆఫీసరు క. కృష్ణమాచారిగారు వుపన్యసించారు. కస్తూరిదేవి విద్యాలయ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి హేమలతమ్మ గారు బహుమతుల ప్రదానంగావించారు.

—ఒ. వి.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	6-8-0
అర్థ సంవత్సరానికి	3-8-0
విడిప్రతి	0-2-0

యేలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 308 of 1954.

I. A. S. No 2096 to 98 of 1955.

పరిపల్లి లక్ష్మీకాంతమ్మ వగైరా—పిటిషనర్లు.

పెందుర్తి జీవరత్నంవగైరా—రెస్పాండెంట్లు.

2-వ ప్రతివాది పెందుర్తి జమాయమ్మ చనిపోయినందున జీవరత్నంను వారసుగా చేర్పించమని, ఆలశ్యము క్షమించమని Abatement Set aside చేయమని పిటిషన్లు దాఖలుకాబడినవి. పెందుర్తి జీవరత్నం నోటీసులు పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషను ద్వారా నోటీసును 15-6-1956 తేదికి వాయిదా వేసినారు. హాజరుకానిచో exparte ఉత్తర్వులు కాబడును.

—దేవరకొండ సత్యనారాయణమూర్తి, పిటిషనర్ల అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. 487 of 54. E. P. 163 of 55.

వంకేరు క్రిష్ణయ్య ... —వాది.

చీపతి సుబ్బమ్మ వురఫ్ పెంచలమ్మ-ప్రతివాది

యేలం ప్రకటన:. యీ నెంబరు ప్రతివాది తాలూకు దేవరపాళెంమజరా కొండ్లపూడి గ్రామంలోని నె 28 సు పట్టా కోరుమెట్ట సర్వే నె 176/12 రు యు 0-91 ట్లు. సర్కారుపాట రు. 120/- లు. కోరుమాగాణి సర్వే 174/13 (2) యు 0-64 ట్లు సర్కారుపాట రు. 700/-. సర్వే నె. 464/49 (2) రు యు 0-72 ట్లు. సర్కారుపాట రు. 800/- లు. యీ భూములు నెల్లూరు జిల్లాకోర్టువద్ద 4-6-56 తేది బహిరంగముగా యేలం జరుపబడును.

—యం. లక్ష్మీనర్సు - వాదిఅడ్వకేట్.

సినిమా వార్తలు : మల్హార్

సెన్సార్ కత్తెరలో 'చింతామణి'

చింతామణి నాటకం ఈనాటిదికాదు. పాతిక సంవత్సరాలకైబడి ప్రదర్శితమవుతున్న ప్రఖ్యాతి ఈ నాటకానికుంది. కాళ్లకూరు నారాయణరావు రచించిన చింతామణి-రంగస్థలంమీద ఈ నాటికీ జీవించివున్నది. కేవలం 'వలాత్సి' అవమానపరచేదిగా ఈ నాటకం వుందని దేశంలో ఎవరూ పరితపించడంలేదు. నాటకం ఆడినప్పుడల్లా ఆంధ్రప్రజ ఆదరిస్తూనే ఉంది. ఆ ఆదరణని చూచినమీదటే భరణీవారు మళ్లీ చింతామణిని నిర్మించబూనుకొని ఉంటారు. వైశ్యుడు ఒక భోగందాని యింటికి వెళ్లి ప్రేమకలాపాలు సాగించడం. వైశ్యకులాన్నే అవమానించడంగా సెన్సార్ భావించినట్లు తెలుస్తోంది. అందువల్లనే 2,500 అడుగుల చిత్రాన్ని సెన్సార్ 'కట్' చేసినట్లు తెలుస్తోంది. బిల్వమంగళుడు, భవానీశంకరుడు బ్రాహ్మణులు. బ్రాహ్మణకులాన్ని అవమానించకూడదని సెన్సార్ అభ్యంతరం పెట్టలేదు. నయమే. అల్లా అంటే "చింతామణి" పూర్తిగా ఎగిరిపోయేది! చింతామణి బాగాలేదని ప్రేక్షకులు అసంతృప్తిని వెలిబుచ్చడానికి కారణం-రిలీఫ్‌ఇచ్చే సుబ్బిశెట్టి లేకపోవడమేనేమో! ఇన్ని ఎక్కువ అడుగుల్ని సెన్సార్ కత్తిరించినా-విడుదల తారీఖుకే చిత్రాన్ని అందించిన రామకృష్ణ అభినందనీయుడు.

వినోదావారి చిరంజీవులు

వినోదా ప్రొడక్షన్ వారు నిర్మిస్తున్న 'చిరంజీవులు' చిత్రం ఇంచుమించుగా పూర్తయిపోయినట్లే. వేదాంతం రాఘవయ్య దర్శకత్వంక్రింద- యన్. టి. రామారావూ, జమునలు చక్కగా నటించారట. వి. యన్. రెడ్డి ఛాయాగ్రహణంలో యన్. టి. రామారావు, హేండ్‌సంహీరోగా అయిపోయాడట. ఇందులో చిన్న నాయకుడుగా పుష్పవల్లి కొడుకు బాబ్జి చాలా చక్కగా నటించినట్లు చెప్తున్నారు. ఇది బాక్సాఫీసు చిత్రం అవుతుందని చాలామంది అంచనా.

ఇండియన్ బాలెట్ సెంటర్

గత వారంలో "లిటిల్ బాలే" ప్రారంభోత్సవంగురించి వ్రాశాను. లిటిల్ బాలే నిజానికి శాంతిభరతన్ ట్రూప్. ఇది "లిటిల్ బాలే" కాదు. ఇండియన్ బాలెట్ సెంటర్ గా చదువుకోవాలి. నాట్య దర్శకుడు వేణుగోపాలస్వామి ప్రారంభించింది ఇండియన్ బాలట్ సెంటర్.

విజయాలో - నల్లరామ్మూర్తి

విజయా ప్రొడక్షన్స్‌వారు—హాస్యనటుడు నల్లరామ్మూర్తిని నటుడుగా రెండుచిత్రాలకి బుక్ చేసుకున్నట్లు తెలుస్తుంది. శశిరేఖా పరిణయంలో నల్లరామ్మూర్తి నటిస్తున్నాడు.

రేలంగికి సన్మానము

రాజమహేంద్రవరంలో పుష్కర సందర్భంలో – స్థానిక లలితకళాసమితి ఉత్సవాల్లో నాటికాపోటీలు జరుగుతున్నాయి. ఆయిదురోజులుజరిగే ఈ ఉత్సవాలకి యస్. వి. రంగారావు, రేలంగి, జగ్గయ్యలు మెడ్రాస్‌నుంచి వెడుతున్నారు. రేలంగికి సన్మానమూ, బిరుదుపత్కారమూకూడా.

అశ్వరాజ్‌లో-జి. యస్. స్వామి

అశ్వరాజ్ ప్రొడక్షన్స్‌వారు సముద్రాల దర్శకత్వంక్రిందా రచనక్రిందా వినాయకచవితి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాత గోపాలరావు. ప్రతిభలో పనిచేస్తూవున్న సహదర్శకుడు జి. యస్. స్వామి అక్కడనుంచి వచ్చేసి అశ్వరాజ్‌లో సహదర్శకుడిగా పనిచేస్తున్నాడు.

సాహిణి 'పెంకిపెళ్లాం'

సాహిణీవారు 'పెంకిపెళ్లాం' అనే సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దర్శకుడుగా రజనీకాంత్ స్థానాన్ని కమలాకర కామేశ్వరరావు ఆక్రమించుకొన్నాడు. వాహినిలో షూటింగ్ ప్రారంభించబడింది. కెమెరామెన్‌గా అన్నయ్య బుక్ చేసుకోబడ్డాడు. అమరనాథ్, జూనియర్ శ్రీరంజని మొదలైనవాళ్లు ఇందులో నటిస్తున్నారు.

పుష్పవల్లి యింటిలో శ్రీరామనవమి

శ్రీమతి పుష్పవల్లి వాణీమహల్‌కి దగ్గరగా ఈ మధ్యే కొత్తయిల్లు కట్టింది. ఆ క్రొత్త ఇంట్లో శ్రీరామనవమి ఉత్సవాన్ని జరిపారు. చిత్రలోకానికి సంబంధించిన చాలామంది పెద్దలు ఇందులో పాల్గొన్నారు. ఆర్టిస్టు వడ్లమన్నాటి విశ్వనాథం రామకల్యాణాన్ని హరికథగాచెప్పె. తెలుగు తమిళ ప్రముఖుల మన్ననల్ని అందుకున్నాడు.

'జయశక్తి' లో - ఆరుద్ర

జయశక్తి ఫిలిమ్స్ అన్నసంస్థ తెలుగు తమిళ భాషల్లో "అల్లాఉద్దీన్ - మాయాదీపం" చిత్రాన్ని నిర్మిస్తోందని ఇదివరలో నే వ్రాశాను. తిరుమలైపిళ్లై వీధిలో వీరు ఆఫీసు ప్రారంభించారు. పేపరువర్కు జరుగుతోంది. ఆలీబాబా నలభైదొంగల ఫేం ఆరుద్ర వీరికి మాటలు పాటలు వ్రాస్తున్నాడు.

సంజీవరెడ్డిగారి పర్యటన

(1వ పేజీ తరువాయి)

హైస్కూలు వార్షికోత్సవమును, పూర్వ విద్యార్థిసంఘమును, హైస్కూలు ఎక్జిబిషన్‌ను ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభించారు. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ, భవిష్యత్తు బాలబాలికలదేనని, కాగా వారు పట్టుదలతో విద్యాభ్యాసం చేస్తూ, గాంధీ బుద్ధుని మహాదాశయాలను మార్గదర్శకంగా వుంచుకొని ప్రవర్తించాలన్నారు.

డాక్టర్ మెరియన్ డి. మోర్స్‌గారు బాలబాలికలకు బహుమతులను పంచిపెట్టారు.

హెడ్మాస్టర్ విజయం వందనసమర్పణ చేశారు.

* * *

బహిరంగసభ

జిల్లా కాంగ్రెసు యాజమాన్యమున స్వాతంత్ర్యోద్యాన వనంలో గొప్ప బహిరంగసభ జరిగింది. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు రాజకీయోపన్యాసం గావించారు. శ్రీ మన్నేపల్లి హనుమంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ కొల్ల సుబ్బరామిరెడ్డి ప్రార్థన సలిపారు. నెల్లూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్, టౌన్ యువజన కాంగ్రెస్ సంఘాలవారు శ్రీ సంజీవరెడ్డిగారిని పూలమాలాలంకృతుల గావించారు.

"స్వరాష్ట్రం వచ్చింది. ఒకరో యిద్దరో వద్దన్నా విశాలాంధ్ర వచ్చింది. సద్దుఅని మన మెప్పుడో అనుకున్నా బయటకు చెప్పలేక పోయాము." అన్నారు సంజీవరెడ్డిగారు.

1951 అనంతరం ఆంధ్ర రాజకీయాలను సింహావలోకనం చేస్తూ, యిట్లన్నారు:

"ఆంధ్రరాష్ట్రం వచ్చినతర్వాత శాసనసభలో కాంగ్రెస్ బలం 46 మంది మాత్రమే. వారు నన్ను నాయకునిగా ఎన్నుకున్నారు. ప్రకాశంగారిని తిరుగా కాంగ్రెస్‌లోకి రమ్మని కోరినాను. వారికే పెద్దగా, ముఖ్యమంత్రిగా వుంచమన్నాను. అనేకల్లో లోటు బడ్జెట్టువున్నా, అనేక ప్రజాహిత కార్యాలు సాధించాము. కాని యిప్పుడు పరిస్థితి వేరు. ఇప్పుడు కాంగ్రెసువారు అసెంబ్లీలో మెజారిటీగావున్నా ఏ మంచిపనీ జరగడంలేదు. మాకు కష్టాలున్నాయి, లోటుబడ్జెట్ వుంది, పన్నులు చెల్లించండని మేము చెప్పలేదు. ఎక్కిమేట్లు వున్నాయా లేదా అని చూడకుండానే ప్రాజెక్టుల నిర్మాణం జరిపాం. నా సిద్ధాంతం - అప్పిచ్చేవారుంటే అప్పుతెచ్చి ప్రాజెక్టులు కట్టమని, వడ్డీ లెక్కకడితే ఏపని చేయలేము. తెచ్చిన అప్పు ఎట్లా తీర్చాలనేది, ఎవరు తీరుస్తారనేది, యీ మినమేషాలు లెక్కించడం అటు ప్రకాశానికి ఇటు సంజీవరెడ్డికి తెలియదు." అన్నారు. సంజీవరెడ్డిగారి వుపన్యాసమంతా ప్రకాశం మంత్రివర్గం చేసిన ఘనకార్యాలనుగూర్చి చెప్పడంతో, ఆర్థికమంత్రిగా గోపాలరెడ్డిగారి విధానాలను పరోక్షంగా అపహేళన చేయడంతో సరిపోయింది. ప్రకాశంగారి మంత్రివర్గంలో జరిగిన పనులు ఒక్కొక్కటి తీసుకొని ఒక్కో అరగంట వివరించారు.

కావలి కనుపూరు కాల్వల గురించి ప్రస్తావిస్తూ "కావలి కనుపూరు కాల్వలను నాగార్జునసాగరం ప్రాజెక్టులో ఒక భాగంగా చేర్చాము. వాటిని కొందరు ప్రత్యేకంగా నిర్మించాలన్నారు. నాగార్జున సాగర్‌ప్రాజెక్టు, కంట్రోలుబోర్డు యీ కాలువను గురించి చర్చించి యిప్పుడు సాధ్యంకాదనితీర్మానించింది. అందువల్ల నందికొండపూర్తికానిదే యీ కాల్వల నిర్మాణంజరగదు.

"సంజీవరెడ్డి యీ కాల్వల నిర్మాణానికి వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారంచేయడం శోచనీయం. ఎన్ని ప్రాజెక్టులు కట్టడానికైనా నేను సిద్ధంగావున్నాను. డబ్బు సంపాదించగలిగితే, ఢిల్లీ అనుమతి యిస్తే కావలి - కనుపూరు కాల్వల నిర్మాణానికి నా అభ్యంతరమేమీలేదు" అని ఉపముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు.

తాటాకులదిన్నెరోడ్డు ప్రారంభం

పెమ్మారెడ్డిపాలెంనుంచి తిరిగివస్తూ, త్రోవలో స్థానికాభివృద్ధి ప్రణాళికక్రింద నిర్మించబడ్డ తాటాకులదిన్నెరోడ్డును ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మంత్రిగారికి మారంరెడ్డి చంద్రశేఖరరెడ్డి స్వాగతమిచ్చారు. పెలగోడులో వాగ్లి కాల్వల వంతెనలు, ఫర్లాంగురోడ్డు నిర్మించబడింది. ఈ కృషికి శ్రీ చంద్రశేఖరరెడ్డి ముఖ్య కారకులు.

—మా. వి.

గేవర్టు - కొడక్ ఫోటో

కెమెరాలు — రోల్ ఫిలింలు

మున్నగు సామానులకు

— ఫోటో స్టోర్సు —

(సిరమిక్సుడిపో ప్రక్కన)

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఈవారంలో ప్రపంచం

[3 పేజీ కొరవ]

సాధ్యంకాదుకూడా. బెంగాల్ – బీహార్ విలీనీకరణం గురించిగూడ లోక్‌సభచర్చలలో ప్రస్తావనజరిగిందికాని యిలాగా బెంగాల్-బీహార్ విలీనీకరణ ప్రతిపాదనను విరమించుకున్నట్లు బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ ప్రకటించుటతో ఇక ఆ ప్రతిపాదనకు స్వస్తి జరిగినట్లే భావించవలసియుంటుంది. తిరుగా "పబ్లియూనియ" అనే క్రొత్త ప్రతిపాదనను డాక్టర్ రాయ్ చేయడం సముచితంగాలేదు. కాగా బెంగాల్ బీహార్ ప్రజలుకూడా దానిని అంగీకరించే స్థితిలో లేరుగూడా. ఇక దక్షిణ ప్రదేశ్‌ను గురించి లోక్‌సభచర్చలు ప్రజలను అంతగా ఆకర్షించలేకపోయినవి. రాష్ట్రాల పునర్నిర్మాణం విషయంలో ఎక్కువగా కాంగ్రెసు వత్తిడిందనిచెప్పాలె. కాగా అతివాదపార్టీలు లాభాన్నిపొందినవి. బహుశా కర్ణాటక, ఆంధ్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్‌లలో కాంగ్రెసు ప్రతిష్ట పలుకుబడి ఇనుమడించవచ్చుగాని బెంగాల్, అస్సామ్, ఒరిస్సా, బీహార్, మహారాష్ట్ర, కేరళ, తెమిళనాడు కాంగ్రెసు ప్రతిష్ట, పలుకుబడి అంతే ఆశాజనకంగాలేవన్న రాజకీయ పరిశీలకుల అభిప్రాయాన్ని కేవలం త్రోసిపుచ్చలేము.

♦ ♦ ♦

మొత్తంఆస్తిపై పన్ను

ద్వితీయ పంచవర్షప్రణాళికకు పెట్టుబడుల సేకరణ పెద్దసమస్యగా పరిణమించింది. ఇండియాలో పన్నులభారం విపరీతంగా వుందనీ, కొత్తపన్నులకు ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా వుందనీ, పన్నులరాబడిలో ప్రతిరూపాయ సక్రమ వినియోగం కావడంలేదనే అభిప్రాయాలు బహుళ ప్రచారములో వున్నాయి. ఈ విషయమై పన్నులవిచారణసంఘం సమగ్ర విచారణ జరిపి కొన్నిసూచనలు చేసివుంది. కాని వాటితో సంతృప్తిపడలేదు మన ప్రభుత్వం. వీటికితోడు 30 కోట్ల రూపాయల మేర ఆదాయపు ఎగవేత సాగిపోతూంది. వీటిన్నటి పర్యాలోకనమునకు, ప్రభుత్వానికి సలహాయిచ్చేందుకు ప్రముఖ బ్రిటిషు ఆర్థికవేత్తలు ఆచార్య కాల్డార్, ఆచార్య గార్బ్రెయిత్ వంటి ఆర్థికవేత్తలను ప్లానింగ్ కమిషన్ ఆహ్వానించి పరిశీలన జరిపించి సమాలోచనలు జరిపింది. దానిపర్యవసానమే "మొత్తం ఆస్తిపై పన్ను" విధించాలనే అభిప్రాయానికి కేంద్రప్రభుత్వం వచ్చినట్లుంది. ఆవిషయాన్నే యీ వారం ఆర్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ వెల్లడించారు. ఈసూచనను ప్రముఖ కాంగ్రెసు నాయకులు, మెజారిటీ పార్లమెంటుసభ్యులు ఆమోదించినట్లున్నది. ఆచార్య కాల్డార్ ప్రధాన ఆర్థిక సిద్ధాంతం ప్రకారం, వృత్తి సంబంధమైన వారినుండి, ఉద్యోగవర్గమునుండి ఆదాయపు పన్నును ఎక్కువగా సేకరించి, పరిశ్రమాధిపతులు, వ్యాపారస్థులనుండి ఆదాయపుపన్నును ఎక్కువగా గుంజాలనేది ముఖ్యమైనవిషయం. దీనిపైన ఏడాదికి30 వేల ఆదాయం వచ్చేవారిపైన ఆస్తి, కాదు దానికి పైబడిన మొత్తాలపైనవే ఆస్తిపన్ను విధించాలనీ చర్చలుసాగాయి. ఆర్థికమంత్రి దేశ్‌ముఖ్ ఈ విషయంలో ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చినట్లు కనుపించదు. దేశంలో భాగ్యవంతులపై ఎక్కువపన్నులు విధించడం లేదా అతివాదుల ఆందోళనవల్ల, ధనవంతుల ఆస్తులపై పన్ను విధించబడడం భయం అని తేలుతున్నది. 20-వ శతాబ్దపు ప్రామాణిక విధానంకూడా కలవారికి వ్యతిరేకంగావున్నది. అలాంటప్పుడు 'ఆస్తిపై పన్ను' విధింపుకు ఆంతగా ఆశ్చర్యపడవలసిన, ఆందోళన పడాల్సిన పనిలేదు. ప్రజాసంక్షేమం, దేశాభ్యుదయందృష్ట్యా కలవారు కొంత త్యాగం చేయక తప్పదుకూడా.

♦ ♦ ♦

నాగాజాతి తిరుగుబాటు

కొంతకాలంగా అస్సాం రాష్ట్రంలోని కొంగజాతివారైన నాగాలుకొందరు చేస్తుండిన తిరుగుబాటు, విధ్వంసకచర్యలు అణచివేయబడి, పరిస్థితి ఆదుపులోకి వచ్చిందని ప్రధాని నెహ్రూ లోక్‌సభలో వెల్లడించడం ముదావహమైన విషయం. ఇండియా స్వరాజ్యసిద్ధి అనంతరం ఈనాన్యపరిహస్తుల కొండజాతుల (నాగాజాతివారితోసహా) పట్ల భారతప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ, సానుభూతి సహించి కొండజాతుల సముద్ధరణకు కృషిచేస్తూనేవుంది. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ యీ విషయంలో అత్యంత శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్నారు. అలాంటప్పుడు, కొందరి దురాలోచనలకులోనై నాగాజాతివారుకొందరు స్వతంత్ర నాగారాష్ట్రంకోరడం, తదాశయ సాధనకు విధ్వంసక చర్యలు తిరుగుబాటుకు వుపక్రమించడం శోచనీయమైన విషయం. నాగాజాతివారిలో అధికసంఖ్యాకులు భారత ప్రభుత్వంపట్ల భక్తిశ్రద్ధలుకలిగి, విధేయతగల పౌరులుగా వుంటున్నారు. నాగాజాతివారి తిరుగుబాటును అదుపులోపెట్టిన భారత సైనికదళాలు, మేజర్ జనరల్ కోల్హార్ మిక్కిలి అభినందనీయులు. పరిహద్దుల్లో ఆసంతృప్తి కొనసాగడం మంచిదికాదు. నాగజాతివారికి ప్రత్యేక సదుపాయాలుకల్పిస్తూ కొండజాతులపట్ల ప్రభుత్వ విధానాన్ని పునరాలోచించాల్సిన అవసరమెంతేనికలదు. నాగాజాతివారుకూడా ఒకవైపు ప్రత్యేక సదుపాయాలు పొందుతూనే, భారత ప్రభుత్వంపట్ల అవిధేయతా ప్రకటించడం సహించరానివిషయం. నాగజాతివారు తమ మనస్సులనుండి తిరుగుబాటుతత్వాన్ని, విడిపోవాలనే తత్వాన్ని ఎంతత్వరగా పారద్రోలుకుంటే అంతమంచిది.

♦ ♦ ♦

ద్వితీయ పంచవర్షప్రణాళిక

రాబోవు ఐదేండ్లలో భారతదేశంలో జరుగబోవు జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం గురించి ఆచార్య మహలోనిబస్ రూపొందించిన, ప్లానింగ్ కమిషన్ ఆమోదించి వెలువరించిన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను కేంద్రమంత్రివర్గం ఆమోదిస్తూ చేసిన నిర్ణయం అత్యంత ప్రాముఖ్యమైనది. కాని ప్లాను ముసాయిదాగురించి చేయబడిన విమర్శలను ప్రభుత్వం అంతగాఖాతరుచేసినట్లు లేదు. ద్వితీయ ప్రణాళిక ఎక్కువగా సిద్ధాంత పార్శ్వపత్రికపై రూపొందించబడినట్లగుపిస్తున్నదేకాని వాస్తవికపరిస్థితులను గుర్తించినట్లు కనబడదు. ప్రణాళికకు సంబంధించి ప్రధాన విషయాల్లో ప్లానింగ్ కమిషన్‌లోనే విభేదాలున్నట్లు, కమిషన్ సభ్యుడు శ్రీ కె. నియోగి జేసిన ప్రకటన స్పష్టపరుస్తున్నది. ద్వితీయప్రణాళికకు సంబంధించి మూడురకాల దృక్పథాలున్నట్లు గోచరమౌతున్నది. ప్లాను స్వరూపం పెద్దదిగావుండాలనీ, కాని ప్రజలత్యాగాలకు గురిచేయబడకుండా రుణగ్రస్త ఆర్థికవిధానంద్వారా ప్లాను నిర్వహించబడాలని ఒకవర్గమూ; రెండవవర్గం కూడా ప్లాను స్వరూపం పెద్దదిగా వుండాలనీ, కాగా మన ఆర్థికవనరులను కుదింపుచేసి ప్లానును నిర్వహించాలనీ; ఆర్థికవనరులకు ప్లాను స్వరూపానికి పొత్తు సమన్వయంలేదనీ, కాగా ప్లాను క్రమంగా నిర్వహించబడాలంటే తక్షణావసరాలను దృష్టిలోపెట్టుకొని ప్లానును రూపొందించాలనేది మూడవవర్గం. ఇట్లా విభిన్నదృక్పథాలతో ప్రణాళికాకర్తలు కొట్టుకచస్తున్నారు. మూడవదృక్పథమే శ్రీ కె.సి. నియోగిది. దేశపునర్నిర్మాణం జాతీయఅవసరాల దృష్ట్యా అత్యావశ్యకల అభివృద్ధి కార్యక్రమం యివ్వరూ ఆక్షేపించరు. కాని ఆకార్యక్రమ నిర్వహణకు తగిన ఆర్థికవనరులున్నవా లేవా అన్నది ప్రణాళికాకర్తలు ముందుగా జాగ్రత్తగా ఆలోచించి ప్రణాళికను రూపొందించవలసి యుంటుంది. అంగబలం - అర్థబలం జాగ్రత్తగామూల్యాంకనంచేసి. ప్లానుకు అనుకూలమైన ఆర్థికవాతావరణం వుందా లేదా అన్న విషయం అప్రధానంకాదు. కేవలంభావోద్రేకముతో కొట్టుకపోయి, త్రిశంకు స్వర్గముగా ప్లానును రూపొందిస్తే మొనకు చింతిల్లవలసియుంటుంది. ప్లాను తుదిస్వరూపం తీర్చిదిద్దేప్పుడైనా వాస్తవిక జగత్తును ప్రణాళికాకర్తలు కేంద్రప్రభుత్వమూ గుర్తించవలసియుంటుంది.

♦ ♦ ♦

ఇండో - పాకిస్తాన్ సంబంధాలు

ఇండియా - పాకిస్తాన్‌ల సంబంధాలు గోజారోజుకు క్షీణించుతుండడం విచారకరమైన విషయం. సీటో, బాగ్దాద్ సైనిక కూటములు, కాశ్మీరు సమస్యవిషయంలో పాకిస్తాన్‌ను బలపరుచుటతో, ఆసమస్యను భద్రతాసమితి చర్చించాలని బాగ్దాద్ కూటమి రాజ్యాలుమొహరాక్ సమావేశంలో తీర్మానించడంతో పరిస్థితి విషమించిపోయింది. కాశ్మీరు సమస్య భద్రతాసమితికి వెళ్లకతప్పదని పిస్తున్నది. కాశ్మీరుసమస్యపై ఇండియా పాకిస్తానులమధ్య ప్రత్యక్ష సమాలోచనలకు అవకాశంలేదని పాక్ ప్రధాని మహమ్మదాలీ, పాక్ విదేశాంగమంత్రి హుసేన్ షహీద్ ప్రకటనలు స్పష్టంచేస్తున్నవి. బహుళ సైనిక బలంతో, పశ్చిమరాజ్యాల మద్దతుతో ఇండియాను లొంగదీసి కాశ్మీరుమకబళించాలనేది పాకిస్తాన్ ఆశయంగా వుంటుంది. అంతేకాదు, పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దుల్లో పాక్ సైనికదళాలకేంద్రీకరణం జరుగుతున్నట్లు చేరుతున్నవార్తలు భారతపత్రికలకు ఆందోళనకలిగిస్తున్నవి. దానికితోడు ఫీజీనివాసులైన హిందువులు పాకిస్తాన్‌నుండి వేలసంఖ్యలో ఇండియాకు వలసరావడం, కాందీశీకుల పునరావాస సమస్య మరొకవైపు ప్రభుత్వాన్ని కేంద్రీకృతాలయ్యాయి. ఇట్లా ఇండియా–పాకిస్తాన్ల మధ్య సంబంధాలు పూర్తిగా చెడిపోయాయి. మొన్న ఢిల్లీలో పాక్ విదేశాంగ మంత్రితో భారతప్రధాని నెహ్రూ జరిపిన సమాలోచనలు ఫలప్రదమైనట్లు తోచదు. ఢిల్లీలో 5, 6 తారీకుల్లో జరుగనున్న చర్చలుకూడా ఫలప్రదమౌతాయన్న ఆశలు కనిపించవు. కాశ్మీరు విషయంలో ఒకవాదు పిర్యాదిగా వుండిన ఇండియా నేడు ప్రతివాదిగా వుండాల్సిరావడం విచారకరమైన విషయం. పాకిస్తాన్ యిట్లా విరుచుకుపడి కూర్చోవడానికి ఇండియా వైఖరే, లోగడ అంటే కాశ్మీరును భద్రతా సమితికి నొంపోవడం, ప్లెబిసైట్‌కు అంగీకరించడం, కడపకాశ్మీరు విభజనకోరడం వంటి పొరపాట్లు కూడా కొంతకారణమనక తప్పదు.



పిల్లల లివరు, స్ప్లీన్ వ్యాధులకు

జమ్మి వారి 'లివర్ క్యూర్'

మా ఖాతాదారుల సౌకర్యానికి, లాభానికి ఈదిగువ కనుపరచిన ప్రదేశాలలో ప్రతి మాసం నిర్ణీతతేదీలలో, పలహాలుపొందుటకు మాడాక్టరు అందుబాటులోవుందును.

గమనిక:- ప్రతి ప్రదేశములో పలహా:- ఉదయము 9 గంటల నుండి 11 గంటల వరకు సా॥ 3 గంటల నుండి 5 గంటల వరకు.

ప్రదేశము:	తేది:			ఆడ్రసు:
నెల్లూరు	6 తేది	ఉ॥ 9 to 11	సా॥ 3 to 5	సి. ఆర్. గోపాల్ బ్రదర్స్-ట్రంకురోడ్డు
నికింద్రాబాద్	8 తేది	,,	,,	డి. జె. పరీఖ్ & కంపెనీ - జామ్మానుబీదు
హైద్రాబాద్	9 తేది	,,	,,	డి. జె. పరీఖ్ & కంపెనీ-రసిజెన్సీరోడ్డు

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్,

హెడాఫీసు – మదరాసు.

బ్రాంచీలు: 132/1, హరిసన్‌రోడ్డు – కలకత్తా.

ఓగుంటివారివీధి, విజయనగరం.

తాడంకివారివీధి, (లీలామహల్ సమీపం) గవర్నరుపేట - విజయవాడ.

సౌందర్యోపాసకులకు నూతన కానుక!

అశోకా రాయల్ టాల్కం పౌడరు డీలక్స్



నూతనంగాతయారైన ఈ పౌడర్–మేలురకం వస్తువులతో విపులంలవల్ల తయారైనది. అందాన్ని నాతినోత్సాహంగా, హాయిగా, నల్లగా, తాజాపరిసుగంధముతో ఉండడానికి మీకు సహాయపడుతుంది. నేడే ఉపయోగింపుడు.


అందమైన 2 సైజుల పెట్టెలలో దొరకును. వెంటనే మీ డీలరును విచారింపుడు.

విజయా కెమికల్స్ - మద్రాసు-7.

నెల్లూరు సబ్ కోర్టులో
O. S. 28 of 44. E. P. 210 of 55.
కోడూరు వెంకటసుబ్బారెడ్డివగైరా —వాదులు.
(4) ఇనకా రామయ్యనాయుడు—ప్రతివాది.
వేలం ప్రకటన:-యీ నెంబరు 4-వ ప్రతివాది ఇనకా రామయ్యనాయుడుగారి తా॥ రాపూరు తా॥ కొండ్రపూండ్ల గ్రామంలోని (రామసాగరం) నె 220 ను పట్టా దాఖలా లోను పెట్టి సర్వే నెం. 141/2-B ను యు 1-40 ట్లు శిస్తు రు. 1-4-0 లు గల స్థిరాస్తిన్ని ఇందులోవుండు కున్న యావత్తు మైకాగనులున్ను, నానాజాతి ఫలవృక్షములున్ను 2-7-56 తేదిన నెల్లూరు జిల్లాకోర్టువద్ద బహిరంగముగా యాలము వేయబడును. స్వాధుపాట రూ. 10,000 లు.
—యం. లక్ష్మీనరసు - వాదిఅడ్వకేటు.

నెల్లూరు జిల్లాజడ్జి కోర్టులో
O. P. No. 34 of 1956.
In the matter of the minors:- (1) తూపిలి రాధాకృష్ణారెడ్డి (2) తూపిలి సుబ్బారెడ్డి (3) తూపిలి శేషిలక్ష్మమ్మ.
(1) పూరం రెడ్డి శేషుపరామిరెడ్డి (2) తూపిలి సరస్వతమ్మ ... —పిటిషనర్లు.
తూపిలి రమణారెడ్డి —రెస్పాండెంటు.
యీ నెంబరులో పిటిషనర్లు పై చెప్పిన మైనరులకొరాకు ఆస్తులకు 1-వ పిటిషనరును Property guardian గా నియమించమని కోరుచూ పిటీషను దాఖలు చేసివున్నారు గనుక యీ విషయమై ఆక్షేపణ గలవారు 6-7-56 తేది పగలు 10 గంటలకు పైకోర్టుకు హాజరై కోర్టువారితో మనవిచేసుకోవలెను.
—చివుకుల మార్కొండయ్య, పిటిషనర్ల అడ్వకేటు.

లారీడ్రైవర్లు కావాలి
అనుభవము, యోగ్యత కలిగిన మంచి లారీ డ్రైవర్లు కావాలి. యెక్కడవుండ మన్నా, యెక్కడకు పొమ్మన్నా పొయ్యేట్టు వుండాలి. మంచిజీతము-మంచిసర్వీసు.
యు. బి. యస్. లిమిటెడ్
నెల్లూరు



నారసింహ లేహ్యం

బంగారుతోచేసినది. మేహము, నిస్సారము, నిస్సత్తువ, శుక్లనష్టం, అతిమూత్రమును పోగొట్టి బలము ను వీర్యవృద్ధిని కలిగించును.
20 తు॥ డబ్బీ రు. 3-4-0 లు, పోస్టేజి రు. 0-15-0 లు. మా క్యాటలాగుకు చితం.
ఏ. కె. ఏ. అండ్ కో.,
ఆయుర్వేద సమాజం. పెరిచేడు. నెల్లూరుజిల్లా

విదేశాలలో వ్యవసాయం

21వ ఏటనే ఉత్తమ కర్షకుడుగా ఎన్నికైన యువకుడు

జోమూర్ అనే అమెరికన్ యువకుడు కష్టించి వ్యవసాయంచేసి, దేశంలోకంతా ఆదర్శ కర్షకుడుగా పరిగణింపబడ్డాడు. ఈ అపూర్వ గౌరవాన్ని పొందుటకుముందు వ్యవసాయంవిషయంలో జోమూర్ తీసుకున్న శ్రద్ధ, కృషి ఈ వ్యాసంలో వివరింపబడినవి. ఇతని వయస్సు 21. మన దేశంలో రైతు యువకులకు ఆదర్శప్రాయంగా వుండగలడనే వుద్దేశ్యంతో యీ వ్యాసం యిస్తున్నాము. —సం. జ. రై.

అమెరికాలోని 40 లక్షలమంది కర్షకులలో జోమూర్ ఒకడు. ఈ 40 లక్షల మందికీ "ఉదాహరణగా" వుండదగ్గ వ్యక్తిని వీరిలోనుంచి ఏరడం సాధ్యపడదు. అటువంటి వైవిధ్యంగల వ్యక్తులువీరు. ఏమైనప్పటికీ జోమూర్ మాత్రం వీరందరికీ 'ఉదాహరణగా' చూపదగ్గ వ్యక్తి మాత్రం ఏమీకాదు. అయితే 1955 వ సంవత్సరపు "అమెరికా ఉత్తమ కర్షకుడు"గా ఆయన ఇటీవలఎన్నుకోబడ్డాడు. ఉత్పత్తిదారులకిచ్చే ఘన గౌరవమిది.

21 వ సంవత్సరాల వయసు వచ్చేనాటికే జోమూర్ లాగా వ్యవసాయ రంగంలో విజయాన్ని సాధించడం 'సాధారణ' విషయం ఎంతమాత్రంకాదు. ఆయనలాగా వృద్ధిలోకి రావాలనే కోర్కె వుండడం, కష్టించి పనిచేసే సామర్థ్యంవుండడం, నిర్ణయించుకున్న పద్ధతుల ప్రకారం పనులను నెరవేర్చుకొనగలడం కూడా సాధారణ విషయమేమీకాదు. అయినప్పటికీ, యువకర్షకుడైన జోమూర్ తన విజయసాధనకు ఉపయోగించిన పరికరాలు దాదాపు అందరు కర్షకులూ ఉపయోగించేటటువంటివే.

జోమూర్ వ్యవసాయానికి సంబంధించిన సంఖ్యా వివరాలు అతడి ఎన్నికకు కొంతవరకు కారణం. ఈ సంఖ్యా వివరాలు ఘనంగా వున్నాయి. అవి: తన 21 వ ఏట ఆయన 505 ఎకరాలమేర వ్యవసాయం చేస్తున్నాడు. వీటిలో 85 ఎకరాలు ఆయన స్వంతభూమి. ఆయన దాదాపు 15,000 డాలర్లు ఖరీదుచేసే వ్యవసాయ పరికరాలు కొన్నాడు. వీటిలో 2,800 ఖరీదుచేసే ట్రాక్టరు మొదలు 125 డాలర్ల ఖరీదుచేసే బండిదాకా వున్నాయి. ఆయనవద్దదాదాపు71పాడిపశువులువున్నాయి. వీటిలో 30 స్వచ్ఛమైన ఏబర్డీన్ – ఏంగస్ ఆవులు, ఏడు డ్యూరాక్ – జెర్సీ ఆవులు, సుమారు 80 గొర్రెలు వున్నాయి. స్థానిక, జిల్లా, రాష్ట్ర, జాతీయ ప్రదర్శనాలలోను, సంతలలోను, ఆయన 170 కి పైగా బహుమానాలనుపొందాడు.

జోమూర్ ప్రధానంగా అమెరికా భవిష్యత్ కర్షకుల సంఘం అనబడే ఐచ్ఛికసంస్థచే తర్ఫీదుపొందినవ్యక్తి. హైస్కూళ్ళలో వ్యవసాయవృత్తిని అభ్యసిస్తున్న బాలురలో నూటికి 95 మందికిపైగా ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు. 4—హెచ్ క్లబ్బులతోపాటు ఈ అమెరికా భవిష్యత్ కర్షకుల సంఘం యువకర్షకునికి తన వృత్తికి సంబంధించిన శాస్త్ర విజ్ఞానాన్ని బోధిస్తుంది. యంత్రాల వుపయోగాన్ని నేర్పుతుంది. అతడికి తన వృత్తిగౌరవాన్ని నేర్పుతుంది; తన పరిసర ప్రపంచం పట్ల అతడికి విశాలదృష్టి కల్పిస్తుంది.

హైస్కూలులో చదువుతున్నప్పటినుంచీ జోమూర్ కర్షకజీవితాన్ని ప్రారంభించాడు. ఆధునిక వ్యవసాయానికి సంబంధించిన పుస్తక విజ్ఞానాన్ని అప్పుడాయన వ్యవసాయ శాస్త్రోపాధ్యాయునివద్ద అలవర్చుకున్నాడు. అప్పుడాయన నేర్చుకున్న విషయాలు ఇవి: పంటల వారీ పంట (క్రాప్ రొటేషన్). నిమ్నోన్నత రేఖామార్గాన దున్నడం (కాంటూర్ ప్లావింగ్) ఇల్లు వేత (టెర్రేసింగ్). శీతాకాలంలో భూసార రక్షణకుగాను మంచి పాళ్ళలో పంటలను గడ్డిని పెంచడం; ఎరువులు (ప్లాంట్ ఫుడ్స్), పాడి పశువుల సూక్ష్మ క్రిములు (లైవ్ స్టాక్ బాక్టీరియా), పశువైద్య శాస్త్రానికి సంబంధించిన ప్రాథమిక విషయాల అవగాహన. ప్రత్యేక శిక్షణపొందేకోట జోమూర్ నేర్చుకున్న విషయాలివి: పందులు, పాడిపశువులదొడ్లనిర్మాణం, గొడ్లదొడ్లోదీపాలకుగాను విద్యుచ్ఛక్తి తీగెలు ఏర్పాటుచేయడం, తాపడం, అతకడం, యంత్రాలను జాగ్రత్త పెట్టడం. (మొదటిపాఠం: యంత్రాలలో భాగంగలు అరిగిపోయేవరకు కందెన వేయకుండా వూరుకుండేకంటే కందెన వేయడం వల్లనే ఆదా అవుతుంది.)

ఇతర కర్షకులతో బహిరంగ సమావేశాలు జరిపినప్పుడు తనభావాల నెలా ఒకక్రమంలో ఏర్పాటుచేసుకోవాలో, వాటిని ఎలా వెల్లడించాలో ఆయన భవిష్యత్ కర్షకుల సంఘాన్నుంచే నేర్చుకున్నాడు. యేదైనా ఒక విషయాన్ని గురించి నలుగురితోనూ చర్చించేటప్పుడు ఎటువంటినియమాలను పాటించాలో ఏ విధంగా క్రమశిక్షణకు లోనై మెలగాలో ఆయన తెలుసుకున్నాడు. ఇతర విషయాలన్నిటిలో లాగానే వ్యవసాయం విషయములో కూడా తను జరిపే ప్రయత్నాలన్నిటిలోను ఇచ్చిపుచ్చుకోవడం ఎలాగో ప్రతివారూ నేర్చుకోవాలి. మన లక్ష్యాన్ని మనం ఎల్లప్పుడూ సాధించలేం. కాని విజయం పొందడంఎలాగో నష్టపోవడం ఎలాగో మనం తెలుసుకుంటాం.

మేలిరకంపాడి పశువులనుకొనడం ఎంతైనా మంచిదిఅని ఆయన గ్రహించాడు. అత్యుత్తమమైన ఏంగస్‌జాతి పాడిపశువులను పెంచే వ్యక్తివద్దనుంచి ఒక ఆబోతును కొని దానికి "పెద్ద బ్బాయి" అని పేరు పెట్టుకున్నాడు. తాను ఇంతవరకు కొన్న పశువులలోకెల్లా ఇదే అత్యుత్తమమైనది. పశుప్రదర్శనంలో ప్రదర్శించడానికి గాను ఆయన దానిని రోజుకు మూడుసార్లు మేపేవాడు. ప్రతి శనివారం నాడు స్నానం చేయించేవాడు. శరీరంపైన అంతా నూనెరాచేవాడు. ఇటువంటి పోషణ ఫలితంగా 1949-లో షికాగోలో జరిగిన అంతర్జాతీయపశుప్రదర్శనంలో దేశం అంతలో అత్యుత్తమమైన ఏంగస్ ఆబోతులలో 'పెద్దబ్బాయి' 16-వదిగా ఎన్నిక చేయబడింది.

జోమూర్ పొలం విశేషంగా సారవంతమైన దేమీకాదు. అయినప్పటికీ ఆపొలంలో వ్యవసాయంవల్ల బాగా రాబడి వుండేటట్లు ఆయన చేసుకుంటున్నాడు. "నేను పిడికెడని. డబ్బు కూడబెట్టడంకంటె నాకు యిష్టంలేని ఆయన నిశ్చయంగా నిశ్చయించుకున్నాడు. అయితే 'తగిన పోషణ' లేకుండా 'భూమినికొల్లగొట్టే' దానికి ఆయన నిరాకరిస్తాడు. 4000 అడుగులకు పైగా పేరను కుర్రిపడని, దానిని శాశ్వతంగా గడ్డిబీడులుగా ఏర్పాటుచేశాడు. తన ఎగ్గి రేగడి పొలంలో ఎల్లప్పుడూ 'ఒకే పంట' పండించేకంటె కంటల మార్పు చేయడమే మేలని ఆయన భావిస్తున్నాడు. తన పొలంలో ఏటవాలుగా వున్న గాని ప్రదేశాలపైకూడా చదునైన ప్రదేశాలపైన ఆంతగాను ఇంకా అంతకంటె ఎక్కువగానుగాడా మంచి పంటలు పండేటట్లు చేయవచ్చునని ఆయన గాఢంగా విశ్వసిస్తున్నాడు. 'అక్కడ ఏమి పండదానికి వీలుంటే దానివల్లా పండిస్తాను. వాటి విషయములో శ్రద్ధవహిస్తాను' అన్నాడాయన.

తన పొలంవిషయంలో 'శ్రద్ధవహించడం' అనేది ఆయన చేసే ప్రతిపనికీ వర్తిస్తుంది. ఆయన తన పశువులను బాగా మేపుతాడు. వాటిలో ఏదైనా సుస్తీగావుంటే పశువైద్యుని చికిత్స చేయిస్తాడు. ఆయన తన యంత్ర పరికరాలచేత సూర్యోదయంవరకు బాగా పనిచేయిస్తాడు. అయితే వాటిని బాగుచేసి ఎల్లప్పుడు మంచిస్థితిలో వుంచుతాడు. అన్నిటిలోకీ శ్రేష్ఠమైన పెట్రోలును, కందెనలను కొని వాటికి వాడుతాడు.

పొలంలో పనిఅయిపోగానే సాయంత్రం పూట చదువుకుంటూనో తన పద్దులు చూసుకుంటూనో ఆయన గడుపుతాడు. తన గదిలో ఒంటరిగా ప్రశాంతంగా ఆయన గడిపే సమయాలివి. ఇటువంటి సమయాలలో ఆయన వ్యవసాయాన్ని గురించిన ప్రభుత్వపు అనేకమైన బులిటన్లను భవిష్యత్ కర్షకుల సంఘ సమాచారపత్రికలను, వ్యవసాయపత్రాలను, పాఠ్యపుస్తకాలను చదువుతాడు. ఆయన కూర్చునే బల్లకు ఎదురుగా గోడకు ఆకుపచ్చని కాగితాలు వేలాడదీసి వుంటాయి. వారం వారం ధాన్యపుధరలు సూచించే కాగితాలు ధాన్యాలనమ్మే ఒకసంస్థనుంచి ఆయనకు ఈ కాగితాలు వస్తూవుంటాయి. జోమూర్ చదువు పూర్తి అవగానే పక్కమీదికి ఒరిగి, రోజల్లా పడినపాటుకు తగ్గట్లుగా సుఖంగా విశ్రాంతి తీసుకుంటాడు.

పంచాంగం

కృత్తిక కార్తె

మే నెల 10 తేది రాత్రి గం॥ 9-30 ని మొదలు 24 తేది రాత్రి గం॥ 7-0 నిల వరకు కృత్తిక కార్తెయుండును.

వాస్తు కర్తరీ

మే నెల 7 తేది మొదలు 28 తేది వరకు వాస్తుకర్తరీ. గృహనిర్మాణాది కార్యాలు రాయి మట్టిపనులు చేయరాదు.

మే నెల తిథులు

5	శని	దశమి	రా 8– 0	గం. ని.
6	ఆది	ఏకాదశి	రా 8–45	,,
7	సోమ	ద్వాదశి	రా 9– 1	,,
8	మంగళ	త్రయోదశి	రా 8–47	,,
9	బుధ	చతుర్దశి	రా 8– 5	,,
10	గురు	●అమావాస్య	సా 6–53	,,
11	శుక్ర	వైశాఖ శుద్ధ పాడ్యమి	సా 5–13	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

నపుంసకతైలం అంగదరబమైన అంగ నరాల పటిష్టత ... 50 సంవత్సరముల అనుభవం. 1 సీసా రు. 10 లు ... రు. 1-4-0 ... రు. 25 లు.
డాక్టర్ రత్నం నమ్ము (Z. N.)
దుర్గాపేట బిల్డింగ్సు హైదరాబాదు-2.

గంగా రమణయ్య

(3 పేజీ తరువాయి)

దయ్యను వ్యతిరేకముగా ఎందుకు చేసాను?

ఆత్మకూరులో ఎవ్వరు చేసినా ఏంజరిగింది? కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థికి డిపాజిటుకూడా పోయిందికదా? అనవొచ్చు. సపోర్టు చేయుట అటుంచి, నేను ఆ నియోజకవర్గానికి రాకుం డా వుంటే, ఆ ఓట్లుకూడా వొచ్చివుండేవి కావు. యీ విషయం పార్టీనాయకులకు అందరికీ తెలుసు.

ఆత్మకూరు నియోజక వర్గములోని ఆత్మ కూరు, వింజమూరు, మహిమలూరు ఫిర్కాలకు చెందిన కొంతమందిపార్టీసభ్యులు, సానుభూతి పరులు కల్సుకొని, పార్టీ చాలతప్పుడు విధా నం అనుసరిస్తుంది, మేము పార్టీ అభ్యర్థికి చెయ్యము - అన్నప్పుడు, అలా వీలుకాదని, ఇష్టమున్నా లేకపోయినా పార్టీ అభ్యర్థికి చెయ్యాలని నచ్చచెప్పుటేకాక, వారితో నా కున్న చనువుతో గట్టిగా మందలించి పార్టీకి పనిచేయించాను.

ఆత్మకూరునియోజకవర్గములో పుచ్చలపల్లి సుందరయ్యగారు సంచారము చేయు సందర్భ ములో వాసిలిగ్రామానికి కూడా వొస్తారని వాసిలివాసులకు తెలిపినప్పుడు సుందరయ్య అంటే మాకెంతో గౌరవముంది. యెన్నికల అనంతరం వారిని సన్మానిస్తాము - యేమైనా చేస్తాము - ఇప్పటిలో ఏమీ చెయ్యము. మంచ మిస్తాం - పరుపేస్తాం - సత్రంలో పడుకొని పొమ్మనండి అని చెప్పిన వాసిలిప్రజలే, ఎన్ని కలు యింకా 10 రోజులు వున్నాయనగా, కమ్యూనిస్టుపార్టీకి ఓట్లివ్వాలని చెప్పేవారులేని వాసిల్లో, మరల సుందరయ్యగారిని తీసికొచ్చి 30 కాండ్ల యెడ్లబండ్లు కట్టి పువ్వుల వర్షములో ఊరేగింపు చేసి, బ్రహ్మాండముగా మీటింగు జరిపి, గ్రామంలో సగం ఓట్లు కమ్యూనిస్టుపార్టీ కొచ్చాయనువిషయాన్ని; గ్రామంలోకిగూడా ప్రవేశమివ్వని కోలగట్ల, పెరమని, కొండూరు అలాగే తాలూకాలో మరికొన్ని గ్రామాల్లో చెప్పుకోతగినన్ని ఓట్లు వచ్చినఘటనలు జ్ఞాప కము చేసుకొంటే, ఎవరివల్ల ఏం జరిగిందో అర్థమౌతుంది.

కష్టజీవుల మధ్యపెట్టి వసూలుచేసిన డబ్బు వుందని, ఏమిచ్చినా ప్రకటించే 'విశాలాంధ్ర' వుందని, కమ్యూనిస్టుపార్టీవారు అభూతకల్ప నలతో ఏం ప్రకటించుకొన్నా ఎరగని ప్రజలు నమ్మవొచ్చునేమోకాని నెల్లూరుజిల్లా ప్రజలు మాత్రం ఎవరుఅధికారవ్యామోహంతో బంధు ప్రీతితో కుట్రలతో స్వార్థముతో పనిచేస్తు న్నారో బాగా అర్థంచేసుకొంటారు - చేసు కొని వున్నారుకూడాను.

"రమణయ్య, ఆత్మకూరు తాలూకాలో పార్టీనిర్ణయించినా పనిచేయలేదు, రాపూరు తాలూకాలో మైకావర్కర్ల విషయం ఎత్తు కోలేదు, అంటున్నారు జిల్లాకమిటీవారు. జరిగిన ఘటనలు వక్రముగా చిత్రిస్తే లోకము నమ్మిపోతుందని కాబోలు వీరిఅభిప్రాయం. సోమశిల ప్రాజెక్టుకొరకు ఆందోళనసాగుతున్న ఆత్మకూరు తాలూకాలో సోమశిలను వ్యతిరే కిస్తూ పనిచేయలేను అన్నానుకాని మిగతా కార్యక్రమాలన్నీ చేసాను. యీ విషయం పార్టీ సభ్యులందరికీ తెలుసును.

రాపూరు తాలూకాలోని మైకా ఉద్య మం, కార్మికుల శ్రేయస్సుకు పనిచేయుట అటుంచి, పోరాటాలకొరకు - పోరాటాలు చేయించేందుకు కర్మికనాయకులమని ప్రక టించుకొనుటకు యజమానులను బెదిరించి చం దాలు వసూలుచేసుకొనుటకు మాత్రం వుప యోగపడుతుంది. యీ అభిప్రాయాలు నావే కాదు, ఆ ఏరియాలోవుండు ఎక్కువమంది పార్టీసభ్యులు, సానుభూతి పరులవికూడాను. పత్రికలుకూడా అల్లాగే చెప్పుకొంటుంటారు.

తురిమెర్ల ఏరియాలో గనిపనిలో చేతులు తెగిపోయిన ఒక కార్మికునకు, 6 వందల రూపాయలు నష్టపరిహారంరాగా ఖర్చులక్రింద అని, జిల్లాపార్టీనాయకుల్లో ఒకరైన శ్రీ సి.సి. సుబ్బయ్యగారు 2 వందల రూపాయలు తీసు కొన్నారట. ఆ కార్మికుడు తనకు నష్టపరిహార ప్రస్తావన వచ్చేచోటంతా సుబ్బయ్య రెండు వందలు తీసుకొన్న విషయం చెప్పుతూనే వున్నాడు.

ఒక గని ఏజంటు, తమ అడిగినప్పుడంతా చందాలు యివ్వలేదని, ఏవో పేర్లుపెట్టి, విశాలాంధ్రలో ప్రకటించడం, మరలపోయి పిరాశం అడుగడం, "నావద్దకురాను బుద్ధిలే దటయ్యా" అని ఆ ఏజంటుఅనగా, ఆయన్ను కార్మికద్రోహిగా చిత్రిస్తూ మీటింగులుపెట్టి విమర్శించడం చేశారు.

శ్రీ సౌదాగర్ మహబూబ్ ఖాన్ గారి గనివద్ద, సంప్రతింపులతో పరిష్కారమయ్యే వీలున్నా, పోరాటంకొరకు పోరాటం చేయించి, కార్మికులకు అనేక చిక్కులు తెచ్చారు.

కమ్యూనిస్టుపార్టీ అంటే నచ్చకపోయినా కార్మికోద్యమంలో అనుభవము, కార్మికులలో విశ్వాసము, పనిచెయ్యాలను కుతూహలమూ వుండేవారు గూడూరు తదితర ప్రాంతా ల్లో అనేకమందివున్నా వారందర్నీ వెంట తీసుకొని పనిచేస్తే యీ తప్పుడు నాటకము సాగదేమోననుసంశయములో సుబ్బయ్యగారు వారినంతా కూడగట్టకుండా, వ్యతిరేకిస్తే చీలి పోతారేమో, బలంతగ్గి డబ్బురాబడితగ్గుతుందే మోనను ఆలోచనతో, వారిసలహాలు తీసు కొన్నట్టే,కలుపుకొని పనిచేసినట్టే, నాటకమా డుతూ,కార్మికుల ఆ వుద్యమాన్ని స్వార్థానికి వుపయోగించుకొంటున్నారు.

మైకా వుద్యమంలో జరుగుచున్న యీ తప్పుడు వ్యవహారాలన్ని, జిల్లాపార్టీ దృష్టికి తెచ్చినా, సవరించ పూనుకోనందువల్ల, ఆ మురికికూపములో నేను దిగినా ఆ కని నాకె క్కడ ప్రాకుతుందోనన్న సంశయములోనే, మైకా వుద్యమంలో పనిచేయలేదు. ఈయదా ర్థాన్ని కప్పిపుచ్చి, ఆత్మకూరులో పనిచేయ లేదు. మైకాకూలీల్లో పనిచేయలేదు అంటే, వారంతా రమణయ్యకు దూరమౌతారు, వ్యతి రేకిస్తారు, అని జిల్లాకమిటీ భావించినట్టుంది. పాపం ఎండమావుల్లో నీరాసించినట్టే వుం టుంది.

రమణయ్యపార్టీ సభ్యులచేత రాజీనామా లిప్పిస్తున్నాడు, రైతుసంఘములో సభ్యుల చేర్పవద్దంటున్నారు అని అంటుంది జిల్లా కమిటీ, పార్టీసభ్యులచేత రాజీనామా లిప్పిం చాల్సినంత అవసరం నాకేమీలేదు. ఎవ్వర్నీ యివ్వమని చెప్పలేదు. యిచ్చేవార్ని వొద్ద నేదిలేదు.

ఏ పార్టీఅయినా కొంతమంది రాజీనామా లిస్తే ఏవో అవాకులు, చవాకులు ప్రచారం చేస్తే, ఆపార్టీలు నష్టలు నాశనంకావు. అందులోవున్నవారి తప్పుడు దృక్పథాలతోనే అవి విచ్ఛిన్నమౌతాయి.

అనేకగ్రామాలనుండి పార్టీకార్మేడ్సు తమ సమావేశానికి వొస్తే, తమనొచ్చి కల్సుకుంటే తామేదో నిర్ణయం తీసుకొంటాం అని పిలిచి నపుడుకూడా నేనురాను, మీయిష్టమొచ్చినట్టే నిర్ణయంచేసుకోండి అనిచెప్పి పంపిన ఘటన లున్నాయి. రాజీనామాలు ఇప్పించడమే నా ఉద్దేశ్యము, అదే నా కార్యక్రమమైతే నా లాంటి భేదాభిప్రాయాలు వుండేవారు వాళ్లో ఏకీభవించేవారు, పార్టీలో ఇంకా చాలమంది వున్నారు. యీ విషయం జిల్లాకమిటీకి కూడా తెలుసు. నా భేదాభిప్రాయాలన్ని వారిముందు పెట్టి కాస్త ఆలోచించివుంటే, అనేకమంది రైటకొచ్చేవారువున్నారు - అది నాపనికాదు.

రాజీనామాలిచ్చిన వారంతా నేను చెప్పి నందువలన కాదు యిచ్చింది. పార్టీనాయకుల తప్పుడువిధానాలతో, విసిగివేసారి రైటకొ చ్చారు - ఇంకా రానుగూడారావొచ్చు.

రైతుసంఘ విషయం - రైతు సంఘములో సభ్యుల చర్పించేవారు లేరు. నేను వద్దన లేదు. రైతుసంఘము కమ్యూనిస్టుపార్టీ అధీన సంఘముగానే పనిచేస్తున్నది. అందువలననే, పార్టీతోటి రైతుసంఘ సభ్యత్వానికి గూడా తిలోదకాలిచ్చాను. యితరుల విషయం వారి యిష్టము.

పార్టీద్రోహి అనుసమస్య పార్టీలోవున్న ప్పుడు భేదాభిప్రాయాలు వెలిబుచ్చితే ట్రాట్స్కీ యనిస్టు అనో, సంస్కరణవాది అనో పేర్లు పెట్టడం, రైటకొస్తే ద్రోహి విద్రోహిగా తూలనాడడం కమ్యూనిస్టుపార్టీకి పరిపాటే. అంతటితో వొదిలిపెట్టినందుకు సంతో షించాలి.

మరిచిపోయిన మరొక సమస్య వున్నది. "లోగడనే గంగా రమణయ్య రాజీనామా ఇచ్చారు" అంటారు. పార్టీసభ్యత్వానికి ఇవ్వ లేదుకాని, బాధ్యతగల స్థానాలన్నింటికి గత $1\frac{1}{2}$ సంవత్సరంనాడే రాజీనామా యిచ్చింది వాస్తవమే. చెప్పేది ఒకటి - చేసేది మరొక టిగా వుంటే యీ దొంగ సన్యాసుల జతన కూర్చోలేక పార్టీసభ్యుడిగా వుంటూ పనిచే స్తాను, ఆ కిరీటాలు కాస్త వూడదీయమని కోరాను. నీ భేదాభిప్రాయాలేంటో కాస్త రెన్యూలో పెట్టవచ్చు, అప్పటివరకూ తొలగు టకు వీలులేదని "మేండేటు" యిస్తే గత్యం తరం లేకవుండి ఏంచేయలేకనే రైటకొచ్చాను, లేక అణిగియున్నాను. తీరా మహాసభలో భేదాభిప్రాయాలు చర్చించ ప్రయత్నించగా అచ్చట చర్చించ వీలుకాదన్నందువననే, భేదాభిప్రాయాలు ప్రకటించ వీలులేని యీ ఫాసిస్టు కూటమితో ఎందుకని విడాకులిచ్చి రైటకొచ్చాను.

కమ్యూనిస్టుపార్టీలో నాకున్న భేదాభిప్రా యాలేమిటో, కమ్యూనిస్టుపార్టీ సభ్యుల వుద్దే శించి లోగడ ప్రచురించిన నా కరపత్రం ఎల్లాగో సంపాదించి "జమీన్ రైతు" వారు ఎక్కువభాగం లోగడే ప్రకటించారు. తిరిగి అవన్నీ ఏకరువుపెట్టడం, చర్విత చరణమా తుంది. పైగా మిగిలివున్న నా భేదాభిప్రా యాలుకూడా "అ" మొదలు "క్ష" వరకు వివరించి మీ కాలాన్నంతా నేనుతీసుకొనడం కూడా నా కిష్టంలేదు. పాండవులలాగా 12 సంవత్సరాలు కమ్యూనిస్టు పార్టీలో రాజ కీయ బానిసగా అష్టకష్టాలు అనుభవించి రైట పడ్డవాడు, "బండికాస్త ఓవరాయిలింగ్" అయ్యేదాక వ్రాయడానికి అంత ఓపికలేదు.

అందువలన మిగిలిపోయివున్న నా భేదా భిప్రాయాలలో, ముఖ్యమైనవిమాత్రమే తర్వాత చర్చిద్దాము.

—



జవాహమల్ గణేశమల్ & కంపెనీ
నగల వ్యాపారం — నెల్లూరు

అన్ని శుభకార్యాలకు
అవసరాలకు
సిల్కు
మిల్లు
చేనేత
అన్ని వస్త్రాలకు
నిలయము
రాయవరపు జగన్నాధం
గిరిజా ప్యాలెస్
(ఆంధ్రబ్యాంకు ఎదుట)
ట్రంకురోడ్డు—నెల్లూరు

పసిరికలు -
- కామెర్లు
భయపడ పనిలేదు
★
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

అందాన్ని—ఆనందాన్ని
రెంటినీ యివ్వగలరు

గుండాలవెంకటసుబ్బారెడ్డి సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు - నెల్లూరు.

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మామందు అమోఘంగాపనిజేస్తుంది. ఆవ్యాధి నుండి మిమ్ములవిముక్తిచేస్తుంది. దిగులుపడ వలదు. వారం మందు రూ. 8-12-0 లు.
బొమ్మా జితేంద్ర
(బొమ్మా కేశవులు కుమారుడు)
నెల్లూరు

స్థాపితము 1920 సంవత్సరము
కుష్ఠు - బొల్లి
సమస్త చర్మ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
కేట్లాగు, సలహా, ఉచితము.
రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు)
H. O. గోపాలపురం—తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచి: కాపువీధి - నెల్లూరు

జిల్లాలో తుపాను

గూడూరు, సూళూరు పేట తాలూకాలలో విపరీతంగా నష్టం

29 వ తేదీని గాలివానవల్ల నెల్లూరుజిల్లాలో గూడూరు, సూళ్ళూరుపేట, తాలూకాలు ఎక్కువగా నష్టపడ్డాయి. తుపానువల్ల కలిగిన నష్టాన్ని దిగువయిస్తున్నాము.

గూడూరుతాలూకా

29 తేది ఆయిదు గంటలసేపు తుపాను భయంకరంగా వుండినది. 28 సంవత్సరాల యినతేల యింతనష్టం కలుగలేదంటున్నారు. కొన్ని గ్రామాలలో ఫ్యూరిల్లు అనేది లేకుండా పోయింది. కప్పులు ధ్వంసమయినవి. ఫలసాయం రాలిపోయింది. ఫలవృక్షములు వేరకేలు పడిపోయినవి. కోట సోమేశ్వరస్వామివారి ఆలయంలోని ధ్వజస్తంభం పడిపోయింది. బాలిరెడ్డిపాళెం, కోట, కొత్తపాళెం బస్సుల రాకపోకలకు ఆటంకం కలిగింది. కడివేడునుండి కోట, జరుగుమల్లి గ్రామాలకు వేయబడుతున్న ఎలక్ట్రిక్ లైను గూడా పూర్తిగా దెబ్బతిన్నది. చీనీ, మంచి నిమ్మచెట్లు పడిపోవడం, ఆర్థిక దుస్థితిలో వున్న రైతాంగానికితీరని దెబ్బ. తుపానుబాధితులకు ప్రభుత్వం తగినవిధంగా సహాయపడవలెను.

— నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి

సూళ్లూరుపేట తాలూకా

శాసనసభ్యుడు శ్రీ మేర్లపాక మునుస్వామిగారు యిలా తెలుపుతున్నారు:-

29 తేది తుపాను తీవ్రంగావుండినది. కొన్నిచోట్ల మధ్యాహ్నంవరకు, మరికొన్నిచోట్ల మధ్యాహ్నంనుండి వర్షం అధికం. గాలిమాత్రం ప్రచండంగావీచింది. దీనివల్ల తాలూకాలో ప్రతిపూరు దెబ్బతిన్నది. సూళ్లూరుపేట, నాయుడుపేటలాంటి పట్టణాలలోనే తుపాను కలిగించిన భీభత్సం అధికమంటే, పూరికొంపలుండే పల్లెటూళ్ళవిషయం చెప్పవలసిలేదు. మిరప పంట నేలపాలైంది. పశునష్టంఅధికం. చెట్లుఅధికంగాపడిపోయాయి. కూలినాలి చేసుకునేవారిపాకలు, గుడిసెలు నేలకూలినవి. యిళ్ళుపోయినవారు నానా అవస్థలు పడుతున్నారు. నష్టం అధికంగా వుండేచోట్ల, విచారించి, సహాయం అందించాలని అధికార్లను కోరుతున్నాను.

♦ ♦ ♦

శ్రీహరికోట, వేనాడు, యిరకాం మున్నగు దీవుల గ్రామాలు తుపానువల్ల తీవ్ర నష్టానికి గురియయ్యాయని శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డిగారు తెల్పుతున్నారు. ఈ సముద్రతీర గ్రామాలలో హరిజనులు, యానాదులు, బెస్తలుమున్నగు పేదలయిండ్లు నేలమట్టమయినవని, 5 వేల ఎకరాల చౌక తోపులు నష్టమయ్యాయని, పండ్లచెట్లు పడిపోయ్యాయని, పులికాట్ సరస్సులో బకింగ్‌హాం కాలువలో కొన్ని పడవలు మునిగిపోయ్యాయని వేణుగోపాలరెడ్డిగారు తెల్పుతున్నారు. తక్షణసహాయం అవసరమని విజ్ఞప్తి చేస్తున్నారు.

♦ ♦ ♦

తూకిపేరిలో వంద పూరిళ్ళు పోయాయని, తోటలు నష్టమయ్యాయని; గొబ్బెంగిదిబ్బలో 80 యిళ్లు వుండగా, అందులో 79 యిళ్ళు పడిపోయ్యాయని, సన్నజీవాలు వంద, పశువులు 50 చచ్చాయని, 50 ఎకరాల మిరప పోయిందని; కృష్ణమనాయుడు ఖండ్రిగలో వెయ్యి మంది జనాభా ఒక్క మిద్దెయింట్లో తలదాచుకొన్నారని, షుమారు నాలుగువేల రూపాయల నష్టముంటుందని; శ్రీ వేమపాటి వెంకమనాయుడుగారు వ్రాస్తున్నారు.

రాపూరు తాలూకా

చీకవోలు గ్రామములో నిమ్మ, చీనీ, మామిడి తోటలు పూర్తిగా నష్టమైనవని, పైర్లులేక బాధపడే రైతులకు యీ నష్టం కోలుకోరానిదని, గవర్నమెంటు సహాయం చేయాలని బోయిళ్ల పెంచలనరసారెడ్డిగారు విజ్ఞప్తిచేస్తున్నారు.

డాక్టర్ మోదీ

(మొదటిపేజీ కొరవ)

నాయకుడు ప్రొఫెసర్ హీరేశముఖర్జీగారలు యీ క్యాంపును దర్శించారు.

జీవిత విశేషాలు

ఈయన పూర్తిపేరు మురుగప్ప చిన్నవీరప్ప మోదీ. వీరిపేరు మోడీ అని వాడుతున్నారు. కాని వారిపేరు మోడీకాదు — మోదీ అట. మోడీ మహారాష్ట్రపదమని, మోదీ అనేది కర్నాటకమాట అని, తాను కర్ణాటకుణ్ణని మోదీగారన్నారు.

మోదీ బెల్గాం వాస్తవ్యుడు. 39 ఏళ్ల వయస్సు. ఎల్. సి. యం. తో సమానమైన వైద్య విద్య చదివారు. 1949-50 లో అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో ఆరు రకాల కండ్ల జబ్బులకు సంబంధించి నివారణలో ప్రత్యేక శిక్షణపొందారు. తర్వాత ఇంగ్లాండు, ఈజిప్టు దేశాల్లో నేత్ర చికిత్సకు సంబంధించి పరిశోధన కృషి సాగించారు. వీరికి ఎలాంటి డిగ్రీలు లేవు. ప్రపంచంలోని నేత్ర వైద్య నిపుణులవద్ద శిక్షణ పొందడమే వీరి అర్హత.

జాటరాష్ట్రజబ్బు ఇండియా, ఈజిప్టు దేశాలలో అధికమట. కంటికి సంబంధించి ప్లాస్టిక్ సర్జరీని మోదీగారు ఈజిప్టులో అభ్యసించారు.

బొంబయిలో వైద్య విద్యనభ్యసించి, వుద్యోగం కొరకు మద్రాసు — మైసూరులలో ప్రయత్నించి, విఫలుడై, బెల్గాంలో ప్రయివేటు ప్రాక్టీసు చేసుకుంటుండగా, ఒకనాడు ఒక నిరుపేద యిల్లాలు అందుడైన తన భర్తను చికిత్స నిమిత్తం మోదీదగ్గరకు తీసుకవచ్చిందట. ఆపరేషను చార్జీలకు ఆమెవద్ద చిల్లిగవ్వలేక పోగా మంగళసూత్రం అమ్మి తీసుకోమని యిచ్చిందట ఆ యిల్లాలు. హృదయవిదారకమైన యీ సంఘటన చూచి, మోదీలో మార్పు వచ్చిందట. అనాటనుండే వుచిత నేత్ర వైద్యాన్ని మోదీగారు ప్రారంభించారు.

వీరు 1943 నుండి యీ క్యాంపులు నడుపుతున్నారు. దాదాపు అన్ని రాష్ట్రాలలో ఇప్పటికి 300 క్యాంపులు నిర్వహించారు. కొన్ని లక్షలమందికి చికిత్స చేశారు. ఇప్పటికి 62 వేల మందికి ఆపరేషన్లు చేశారట. వీరి మొదటి క్యాంపు ధార్వార్ జిల్లాలోని హానగల్ లో జరిగింది. ఆంధ్రలోగూడా అనంతపూరు, తిరుపతి, నంద్యాల వగైరా చోట్ల క్యాంపులు నిర్వహించబడినవి.

మోదీగారికి భార్య, ఒక కుమారుడువున్నారట. వారి పోషణ భారం వీరిమీదలేదు. ఏ రెండు మూడు సంవత్సరాలకొక పర్యాయమో యింటికిపోయి వస్తారట.

డాక్టర్ మోదీగారికి, మైసూరు రాష్ట్రములో వారి సేవల నిమిత్తం, ఆ రాష్ట్రప్రభుత్వం, సంవత్సరానికి 47,840 రూపాయలు, 1955 ఫిబ్రవరినుండి యిస్తున్నది. ఆంధ్రప్రభుత్వం, వీరి సేవలను ఎంతగానో కొనియాడింది.

—మా. వి.



Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St, Nellore.